# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :83 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: బుధవారం 22-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## రాష్ట్రవ్యాప్తంగా చల్లబడ్డ వాతావరణం

హైదరాబాద్,మే21, రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం చల్లబడింది. భారీ ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం కలిగింది. గత రెండు రోజుల నుంచి రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో వర్షాలు కురిశాయి. అయితే మరో రెండు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి,పెద్దపల్లి,ములుగు, హనుమకొండ, వరంగల్ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గురువారం రోజు నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల్, నారాయణపేట్, సూర్యాపేట,మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ వర్షం కురిసింది. రానున్న రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులతోపాటు ఈదురుగాలులు వీస్తూ పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. కాగా ద్రోణి కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు సముద్ర మట్టం నుంచి విస్తరించిందని వివరించింది. ఆకాశం మేఘావృతమై ఉండనుందని వాతావరణ శాఖ తెలిపింది. నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని

## ఘనంగా రాజీవ్ వర్ధంతి..నివాళి అర్పించిన సీఎం రేవంత్ తదితరులు



హైదరాబాద్,మే21: రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రధానిగా ఐటీ రంగ వృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. నగరంలోని సోమాజిగూడలో రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, వి.హనుమంతరావు, షబ్బీర్ అలీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.


## ఎన్నికల సంఘంపై కలకత్తా హైకోర్టు తీవ్ర అసంతృప్తి




కోల్‌కతా,ఎన్నికల సంఘం తీరును కలకత్తా హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ లక్ష్యంగా మీడియాలో బీజేపీ ప్రకటనల ప్రచారాన్ని అడ్డుకోవడంలో ఈసీ విఫలమైందని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. టీటీసీని అప్రతిష్ఠ పాల్జేసేలా బీజేపీ ప్రకటనలకు సంబంధించి తృణమూల్ నేతల ఫిర్యాదులపై సకాలంలో ఈసీ తగిన చర్యలు తీసుకోకపోవడాన్ని కోర్టు తప్పుబట్టింది. టీసీకి వ్యతిరేకంగా ఎలాంటి అవమానకరమైన ప్రకటనలు ఇవ్వకుండా బీజేపీని నిషేధించడంతో పాటు ప్రకటనలను ప్రచారం చేయకుండా మీడియా సంస్థలను నియంత్రిస్తూ న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది.ఎన్నికల తర్వాత ఫిర్యాదుల పరిష్కారంపై హైకోర్టు ఈ సందర్భంగా ఆశ్చర్యం వ్యక్తం చేసింది. టీఐసీకి వ్యతిరేకంగా చేసిన ఆరోపణలు, ప్రకటనలు అప్రతిష్ఠ పాల్జేసేవని, ప్రత్యర్థులను అవమానించే ఉద్దేశంతో కూడుకొన్నవని, వ్యక్తిగత దాడుల వంటివని పేర్కొన్నది. సైలెన్స్ పీరియడ్‌లో(ప్రచారం ముగిసిన సమయం), పోలింగ్‌కు ఒకరోజు ముందు బీజేపీ ఇచ్చిన ప్రకటనలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నా యని స్పష్టం చేసింది. ఇది టీఐ హక్కులను, ఎన్నికలకు సంబంధించి ప్రజల హా ఓక్కులను ఉల్లంఘించడమేనని కోర్టు తన ప్రకటనలో చేర్చింది. తమ పార్టీకి వ్యతిరేకంగా బీజేపీ పలు పత్రికల్లో ఇచ్చిన ప్రకటనలపై జంక్షన్ ఆదేశాలు అందించాలని కోరుతూ తృణమూల్ కాంగ్రెస్ కలకత్తా హైకోర్టులో పిటిషన్ వేసింది.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం...

హైదరాబాద్,తెలంగాణలో గతకొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలైంది. ధాన్యం అమ్మేందుకు మార్కెట్లకు తీసుకొచ్చినా.. సరైన సౌకర్యాలు లేకపోవటంతో వర్షానికి తడిసి మొలకెత్తుతున్నాయి. దీంతో అన్నదాతలు పరేషాన్ అవుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గుడ్‌న్యూస్ చెప్పారు. తడిచిన ధాన్యం కూడా కొంటామని భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తామన్నారు.గాంధీభవన్ లో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వారిని ఆదుకుంటామని చెప్పారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి సీరియస్ అయ్యారు. ఇది సరైన విధానం కాదని అన్నారు. అబద్ధాలు చెప్పడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు.సీజన్ కు 15 రోజుల ముందు నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి వడ్లను కొంటున్నామని ఆయన వెల్లడించారు. గతంలో కంటే ఎక్కువగా 7,215 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువగా తాము కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ఎక్కువ ధాన్యం కొనుగోలు చేశామన్నారు. కొన్న ధాన్యానికి కేవలం మూడు రోజులలోనే రైతుల ఖాతాలలో నగదును జమ చేస్తున్నామని



చెప్పారు..తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనలేదని భట్టి విమర్శించారు. తమ ప్రభుత్వంలో తడిచిన, మొలకెత్తిన ధాన్యానికి కూడా ఎంఎస్‌పీ ఇచ్చి కొంటామని అన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని.. రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. రైతులందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే రైతన్నలు ఆధునిక సాంకేతిను అందిపుచ్చుకోవాలని.. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని అసురించాలని కోరారు భట్టి

## 48 గంటల్లో సిట్ ముందు లొంగిపో..



కర్ణాటక: కర్ణాటక సెక్ స్కాండల్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని దేవె గౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ (ప్రజ్వల్ రేవణ్ణ) కు మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి స్వామికుమార (హెచ్‌డి కుమారస్వామి) కీలక విజ్ఞప్తి చేశారు. తనపై, హెడీ దేవెగౌడపై ఏమాత్రం గౌరవం ఉన్నా 48 గంటల్లో స్వదేశానికి తిరిగి వచ్చి సిట్ ఎదుట లొంగిపోవాలని సూచించింది.ఏప్రిల్ 26న జరిగిన కర్ణాటక లోక్‌సభ ఎన్నికల తొలి దశకు ముందు ప్రజ్వల్‌పై శవపరీక్షలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అతను విదేశాలకు వెళ్లిపోయారు. దీంతో పోలీసులు ప్రజ్వల్‌పై అరెస్ట్ వారెంట్ కూడా జారీ చేశారు. అయితే, ఇప్పటి వరకూ అతడు భారత్‌కు తిరిగిరాలేదు. ఈ నేపథ్యంలో కుమారస్వామి.. ప్రజ్వల్‌ను అభ్యర్థించారు. అశ్లీల వీడియోల కేసు తమ కుటుంబం నుండి తల దించుకునేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనకు తాను బేషరతుగా ప్రజలకు క్షమాపణలు కోరుతున్నట్లు చెప్పారు. వెంటనే భారత్ తిరిగొచ్చి పోలీసుల విచారణకు సహకరించాలని సూచించింది.'ఎక్కడున్నా భారత్‌కు తిరిగొచ్చి విచారణకు హాజరువ్వు. తప్పించుకోవద్దని నేను అభ్యర్థిస్తున్నాను. ఏ తప్పూ చేయకపోతే.. ఎందుకు భయపడుతున్నావ్? ఎన్ని రోజులు దొంగా పోలీసు ఆట ఆడుతావు..? దేశం నుంచి వచ్చి విచారణకు సహకరించు' అని విజ్ఞప్తి చేశారు. రాజ్యసభ స్థానానికి రాజీనామా చేస్తానని దేవేగౌడ ప్రకటించగా, తామంతా అడ్డుకున్నామని ఈ సందర్భంగా కుమారస్వామి చెప్పారు. ఎన్నికల ప్రక్రియ తర్వాత ప్రజ్వల్' ఎవరికీ చెప్పకుండా విదేశాలకు వెళ్లాడని.. ఒక వారంలో వచ్చి విచారణకు హాజరవుతానని ప్రకటించాడు అనంతరం అతనిపై అత్యాచారం కేసు నమోదు చేయడం భారత్‌కు వెనకడుగు వేసి ఉండొచ్చని కుమారస్వామి పేర్కొన్నారు.

### తెలంగాణ డిజిపి ఫోటోతో కేటుగాళ్ల మోసం

హైదరాబాద్,మే21: తెలంగాణ డీజీపీ ఫొటోతో కేటుగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వాట్సప్ డీపీగా డీజీపీ రవిగుప్తా ఫొటో పెట్టి మోసాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ వ్యాపారవేత్తకు, ఆయన కుమార్తెకు వాట్సప్ కాల్స్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. డ్రగ్స్ కేసులో అరెస్టు చేస్తామని తెలిపారు. కేసు నుంచి తప్పించుకునేందుకు రూ. 50 వేలు డిమాండ్ చేశారు. దీంతో అనుమానం వచ్చిన వ్యాపారవేత్త సీపీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అధికారం.. పదవి లేకుండా ఐదేళ్లు ఉండలేరా..



హైదరాబాద్,ఆంటీ.. ఆంటీ అంటూ ఈటల రాజేందర్ కోడలు క్షమితకు ఘాటు కౌంటర్ ఇచ్చారు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కూతురు శ్రీనిక రెడ్డి. తాను స్కూల్ వెళ్లకపోవడంపై క్షమిత చేసిన కామెంట్లపై వీడియో ద్వారా కౌంటర్ వేశారు. నేను స్కూల్‌కు పోతేంది పోకపోతే మీకేందని, మీరేమైనా నాఫీజు కడుతున్నారా నా పరీక్ష రాస్తున్నారా నా ప్రిన్సిపల్‌నా అంటు శ్రీనిక నిప్పు కణికగా ఫైర్ అయ్యింది. నేను స్కూల్‌కు సెలవు పెట్టాను..అయినా పోకపోతే మా పేరెంట్స్‌కు..నాకు సమస్య.. మీకేం సమస్యంటు మండిపడ్డారు.మా మామయ్యకు ఓటు వేయలేదని హుజూరాబాద్ ప్రజలు బాధపడుతున్నారని మీరు చాలాసార్లు చెప్పారని.. మీ మామయ్య గురించి చాలాబాగా తెలిసే ఇక్కడి ప్రజలు మా డాడీ కౌశిక్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించారని చురకలేశారు. మీకసలు హుజూరాబాద్ అడ్రస్ తెలుసాఎట్లుంటదో తెలుసా..నియోజవర్గంలో ఎన్ని ఊర్లు ఉన్నాయో తెలుసా..హుజూరాబాద్ బార్డర్ తెలుసా అంటు సెటైర్లు వేశారు. హుజూరాబాద్ మా డాడి, తాతముత్తాతల ఊరు..నా ఊరు అని.. ఇక్కడి ప్రజలంతా నా కుటుంబ సభ్యులు..వారే మా బలం..వారే మమ్మల్ని కాపాడుతారన్నారు.

మీ జంపింగ్‌లు ఎందుకూ?

మీరు హుజూరాబాద్ లో ఓడితే గజ్వేల్‌లో పోటీ చేస్తారని..అక్కడ ఓడితే మల్కాజిగిరిలో పోటీ చేస్తారని ఎందండీ.. ఈ జంపింగ్ జాగ్ ప్రాసెస్ ఎంటో నాకు అర్థం కావడం లేదన్నారు. మేమైతే ఎప్పుడు చేయలేదని ఎద్దేవా చేశారు. ఎందుకు మీరు ఐదేళ్లు అధికారం, పదవీ లేకుండా ఉండలేకపోతున్నారని ప్రశ్నించారు. మీరు ఇల్లీగల్‌గా తీసుకున్న, ప్రజలకెళ్లి దొంగతనంగా తీసుకున్న భూములను, దేవుడి దగ్గర నుంచి దొంగతనంగా తీసుకున్న భూములను కాపాడుకోవడానికేనా మీకు అధికారం..పదవీ అని నిలదీశారు. మీకు గుర్తుందో లేదోగాని జ్యూస్ బాటిల్ పట్టుకునిపోయి నాకు ఓటు వేయకపోతే నేను తాగి చస్తానని ఈటల తాతయ్య హుజూరాబాద్ ప్రజలను అడిగారని, జమునా అమ్మమ్మ అయితే నా తాళిబొట్టు తెంచుతారా ఉంచుతారా అని అడిగిన సంగతి మరువరాదన్నారు.ఈటల తాతయ్యనే సంపుకుంటారా సాదుకుంటారా అనే ట్రెండ్ స్టార్ట్ చేశారన్నారు. నేను ఎన్నికల ప్రచారంలో మా డాడీ మంచివారని, అభివృద్ధి ఎంతమంచిగా చేస్తారో చెప్పడానికి వెళ్లానని, హుజూరాబాద్ ప్రజలు నన్ను నమ్మి మా డాడికి ఓటు వేశారని, నేను నమ్మకాన్ని పోగొట్టుకోవాలని అనుకోవడం లేదని, ఏదో ఒక రోజు కేసీఆర్ తాతాయ్య మళ్లీ సీఎం అవుతారని, హుజూరాబాద్ ప్రజల కోసం మళ్లీ 1000కోట్లు తెస్తానన్నారు. అంటీ.. నేను మీ లాగా పక్క వాళ్ల మీద కామెంట్లు చేయనని, ఎన్నికల ప్రచారంలో తిరుగనంటూ కౌంటర్ వేశారు. శ్రీనిక కూతురు తన తండ్రి పాడి కౌశిక్‌రెడ్డి గెలుపు కోరుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తల్లితో కలిసి ప్రచారం చేశారు.డాడీకి ఓటు వేయకపోతే మేమంతా చస్తామని వీడియోతో అప్పట్లో వార్తల్లో నిలిచారు. ఎన్నికల్లో ఈటలపై కౌశిక్‌రెడ్డి గెలిచాకా అసెంబ్లీలో ఆయన ప్రమాణం చేస్తుండగా, గ్యాలరీ నుంచి ఐలవ్‌యూ డాడీ అంటూ కేకలేసి హల్‌చల్ చేశారు. తాజాగా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు తండ్రీతో పాటు వచ్చి హంగామా చేశారు. ఇప్పుడు ఈటల కోడలుపై ఆంటీ అంటూ ముద్దుముద్దు మాటలతో పొలిటికల్ పంచ్‌లు వేసి పిట్ట కొంచం..కూత ఘనం అనిపించుకున్నారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## ఓటర్లను భయపెట్టి ఓట్లు సంపాదించిన మోడీ...బాబు !

హైదరాబాద్,ఓట్లు సంపాదించాలంటే శత కోటి మార్గాలు ఉన్నాయి. పూర్వకాలం నుంచి వస్తున్న సంప్రదాయం ఏమిటి అంటే విన్నపాలు చేసుకోవడం, తాము ఎలాంటి మంచి పాలన అందిస్తామో చెప్పడం, తమ నాయకత్వ లక్షణాల గురించి తాము చేసిన కార్యక్రమాల గురించి జనాలకు చెబుతూ వారి మెప్పు పొందుతూ ఉంటారు. ఇది సంప్రదాయ ఎన్నికల ప్రచారంలో అంతా అనుసరించే విధానం. కానీ ఈసారి జరుగుతోంది మాత్రం వేరే లెవెల్ అని అంటున్నారు.న్యూ ట్రెండ్ ని అటు ప్రధాని నరేంద్ర మోడీ ఇటు ఏపీలో టీడీపీ అధినేత చంద్రబాబు క్రియేట్ చేశారు అని అంటున్నారు. అదేంటి అంటే ఓటర్లను భయపెట్టి ఓట్లు పొందడం అని అంటున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు జూన్ 4న కనుక ఫలితాలు వచ్చి కేంద్రంలో మోడీ అలాగే ఏపీలో చంద్రబాబు అధికారంలోకి వస్తే ఇక సంక్షేమ పథకాలు కానీ అభివృద్ధి కానీ అసలు అవసరం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.అదేలా అంటే ఈ ఇద్దరి ప్రసంగాలు ప్రచార శైలిని బట్టే ఈ విధమైన మాట అంతా అంటున్నారు. మోడీ రెండు సార్లు కేంద్రంలో బీజేపీ తరపున అధికారంలో ఉన్నారు. పదేళ్ల పాటు ప్రధానిగా పనిచేశారు. కానీ ఆయన తన ప్రచారంలో ఎక్కడా తాను ప్రధానిగా గత దశాబ్ద కాలంలో చేసిన అభివృద్ధిని గురించి చెప్పుకోవడంలేదు అన్న విమర్శలు ఉన్నాయి.అదే సమయంలో ఆయన కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇంతే సంగతులు అంటూ ఓటర్లను విపరీతంగా భయపెడుతున్నారు అని అంటున్నారు. నిజానికి చూస్తే పదేళ్ళ పాలనలో జీ 20 సమ్మిట్ ని దేశంలో నిర్వహించామని చెప్పుకోవచ్చు. అలాగే దేశ ఆర్థి వృద్ధి రేటుని అయిదు ట్రిలియన్ డాలర్లకు చేర్చుతామని చెప్పడంలేదు, విశ్వ గురు అన్న మాట లేదు, మేక్ ఇన్ ఇండియా అన్న మాట అంతకంటే లేదు, ఉద్యోగాల కల్పన గురించి కానీ దేశంలో సమస్యల గురించి కానీ ఏమీ లేదు.కేవలం కాంగ్రెస్ మీద విరుచుకుపడడం ముస్లిం మైనారిటీల పేరిట ఎమోషన్ క్రియేట్ చేయడమే ఒక తంతుగా సాగుతోంది అని అంటున్నారు. దేశంలో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ వస్తే చాలు ముస్లిం లకు దోచిపెడుతుంది అన్న మాటనే ఒక నినాదంగా మోడీ కానీ బీజేపీ కానీ చేసుకుంది అని అంటున్నారు.కాంగ్రెస్ ని అధికారంలోకి తేవద్దు అంటూ ఓటర్లను బెదిరించడం జరుగుతోంది అని అంటున్నారు. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మన మంగళసూత్రాలను తెగనమ్మి ముస్లింల కోసం దోచిపెడుతుందని కూడా బీజేపీ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. ఇవన్నీ ఒక విధంగా ఓటర్లను భయపెట్టడమే అని అంటున్నారు.ఓట్లు దేశంలో ఉన్న వారే వేస్తారు కానీ మోడీ ప్రసంగాలలో ఎక్కడో ఉన్న పాకిస్థాన్ ఇష్యూని తెస్తున్నారు. అలాగే పీఓకే సమస్యను ప్రస్తావిస్తున్నారు. నిజానికి ఇవన్నీ దేశాల మధ్య ఉన్న సమస్యలు వాటికీ ఓటర్లకు పెద్దగా సంబంధం లేవు. అయినా సరే భావోద్వేగాలను కలిగించడం కోసమే ఈ విధంగా బీజేపీ అధినాయకత్వం కానీ మోడీ కానీ పదే పదే ఈ విషయాలను ప్రస్తావిస్తున్నారు అని అంటున్నారు.ఎవరైనా ప్రజల



వద్దకు వెళ్ళినపుడు మేము ఫలానా పని చేశామని చెబుతారు, మాకు ఈ కారణంగా ఓట్లు వేయండి అని అంటారు. కానీ కాంగ్రెస్ వస్తే దేశం సర్వ నాశనం అవుతుంది, లేదా ఫలానా వర్గం వల్ల ఇబ్బంది అవుతుంది అని బెదిరింపు ధోరణితో ప్రచారం చేయడం బీజేపీ నేతలకే చెల్లింది అని అంటున్నారు.మరో వైపు చూస్తే ఏపీలోనూ ఇదే తరహా ప్రచారం సాగింది. దానిని ప్రారంభించిన వారు చంద్రబాబు. ఆయన కూడా తాను 2014 నుంచి 2019 దాకా ఏపీ సీఎం గా ఏమి చేశాను అన్నది ఎక్కడా చెప్పలేదు, ఎంత సేపూ వైసీపీ వస్తే ఏపీ నాశనం అవుతుందని చెబుతూ వచ్చారు. అంతే కాదు ఎపుడో అయిదేళ్ల క్రితం జరిగిన మాజీ మంత్రి వివేకా హత్య కేసుని పదే పదే ఎన్నికల సభలలో ప్రస్తావిస్తూ ఓటర్లను భయపెట్టేశారు.మళ్ళీ జగన్ ఏపీలో అధికారంలోకి వస్తే మీ భూములు దోచుకుంటారు అని కూడా బెదిరింపులు చేస్తూ పోయారు. అసలు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ విషయం కేంద్రానిది. మోడీ ప్రభుత్వం డబ్బులు ఇచ్చి ఒక మోడల్ ప్రాజెక్ట్ ని ఏపీలో చేయించారు తప్పితే ఏమీ జరగలేదు. అయితే దాని మీద ఏ మాత్రం అవగాహన లేకుండా ఓటర్లను బెదిరించే కార్యక్రమానికి చంద్రబాబు దిగిపోయారు అని అంటున్నారు.జగన్ మళ్ళీ వస్తే మీ భూములు మీకు దక్కవని కూడా విపరీతమైన భయం పెంచుతూ ప్రచారం చేశారు. ఇలా ఓటర్లను బెదిరించి ఓట్లు వేయించుకున్నారు అన్నది ఒక టాక్ గా ఉంది. మరి ఇదే తీరున ప్రచారం చేస్తూ పోతే దేశమో అభివృద్ధి మీద చర్చ అక్కరలేదు, సంక్షేమం గురించి అసలు మాట్లాడాల్సిన పని లేదు అని అంటున్నారు. అయిదేళ్ళ పాలనకు సైతం అర్థం ఉండదని అంటున్నారు.ఎన్నికల వేళకు ఏదో ఒక ఇష్యూని ముందుకు తేవడం అలా జనాలను భయపెట్టి ఓట్లు వేయించుకోవడమే చేస్తారు అని అంటున్నారు. ఈ విధంగా ఓటర్లను భయపెడితే అవరు ఓట్లు ఎంత మేరకు వేస్తారు అన్నది జూన్ 4న ఫలితాలు తేల్చనున్నాయి. అక్కడ కనుక సక్సెస్ అయితే రాబోయే రోజులలో ఇలా బెదిరింపు పాలిటిక్స్ కే కాలం వచ్చినట్లుగా అంతా భావించల్సి ఉంటుందని అంటున్నారు మేధావులు.

## బోనస్ పథకం..బోగస్.. కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,మే21:కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. రైతు వ్యతిరేక పాలన అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్(ట్విటర్) వేదికగా విమర్శించారు. ప్రచారంలో ప్రతిగింజకు బోనస్ అని ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అంటారా? అని ప్రశ్నించారు. ఇది కపట కాంగ్రెస్ మార్కు మోసం, దగా, నయవంచన అన్నారు. నీరివ్వరు.. కరెంట్ ఇవ్వరు.. పంట కూడా సరిగా కొనుగోలు చేయరా? అని నిలదీశారు. రూ.15 వేలు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఏం అయ్యాయన్నారు. నమ్మి ఓట్లేస్తే గొంతు కోస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్లలెప్లలెనా ప్రశ్నిస్తారు.. రైతన్నలతో కాంగ్రెస్ కౌంట్‌డౌన్ మొదలైందని పేర్కొన్నారు. ఆ పార్టీది ఓట్ల నాడు ఓ ముచ్చట.. నాట్లనాడు ఓ ముచ్చట అని ఎద్దేవా చేశారు. ప్రతి రైతుకు డిసెంబర్ 9నే రూ.2 లక్షల రుణమాఫీ అన్నారని.. ఇంకా అమలు చేయలేదని చెప్పారు. నేడు బోనస్ విషయంలో కూడా ప్రభుత్వ బోగస్ విధానాన్ని బయట పెట్టారన్నారు. అసెంబ్లీ



ఎన్నికల్లో హస్తం పార్టీ గాలిమాటలతో గారడీ చేసిందని, లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు డబ్బాల్లో పడగానే తన నిజస్వరూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు.

## సంపాదకీయం

**బుధవారం 22-05-2024**

# వృక్షో రక్షతి రక్షిత:

మానవ సంపదకు, సర్వజీవుల సుఖజీవనానికి వృక్షాలను రక్షించాలని శాస్త్రవేత్తలు ఘోషిస్తున్నారు. వృక్షాలను దేవతలుగా పూజించి, ఆదరించే దేశంలో వృక్ష సంపద రోజురోజుకూ తరిగిపోతోంది. 'క్షీరసాగర మథనం'లో 'కల్పవృక్షం' ఆవిర్భావం, 'రామాయణం'లో అడుగడుగునా చెట్ల వర్ణనలు, ప్రత్యేకతలను పురాణాల్లోనూ చెప్తారు. పర్ణశాల నిర్మాణవేళ లక్ష్మణునితో 'వృక్ష సంపద ఆవశ్యకతను' శ్రీరాముడు వివరించినట్లుగా రాస్తారు. 'కుమార సంభవం'లో చెట్ల రక్షణ కోసం పార్వతీదేవి పెద్దపులినే కావలాగా కట్టి వేసిందని రాస్తాడు కాళిదాసు. 'భాగవతం'లోనూ వనాల వర్ణన మనసులను పరవశింపజేస్తుంది. నీడ, పూలు, ఫలరసాలు మాత్రమేకాక ప్రాణవాయువునూ నిరంతరం విడుదల చేస్తున్న చెట్లు జీవకోటికి గొప్ప మేలు చేస్తున్నాయి. వేలాది సంవత్సరాలు జీవిస్తూ, ఎంతోదూరం, నిరంతరం ఆక్సిజన్‌ను అందించే శక్తి ఈ మహావృక్షాలకు ఉంది. 'అవ్వకైనగాని గువ్వకైనను కానీ/ తల్లి ఒడిగ చెట్టు తావునొసగు/ చెట్టు గుణములేదె? చెట్టంత మనిషికి' అంటాడో కవి. ప్రకృతి ఒడిలో పచ్చల హారం అని కొనియాడబడే ఈ మహా వృక్షాలు... మనిషి ఆశకు తమ ప్రాణాలను బలిపెడుతూ ఎండిన మోళ్ళవుతున్నాయి. పూలకొమ్మలతో, లేరెమ్మలతో, కొమ్మల్లోని గిజిగాడి గూళ్ళతో, నిలువ నీడలేని నిర్భాగ్యుల చిన్నారుల ఊయలలూపుతూ– మనిషి పోయినా, తరం మారినా నిరంతరంగా నిలబడేవి చెట్లు. 'పచ్చ చెట్టును గూల్చ మనసెట్టులొప్పెనో/ కరకు గుండెల కర్కశ మూకలు/ దుడుకు గుండెల ముష్కర మూకలు/ చెలగి చెండాడి తునిమి ముక్కలు చేసి/ పదును రంపాల పరపరా కోసి/ కూల్చినారే నిన్ను కర్తవ్యమూఢులై' అంటూ చెట్టు వేదనను వర్ణిస్తారో కవయిత్రి. ఇప్పుడు గూడు లేదు%ొ% ఆ చెట్టు లేదు. చెట్టు మనిషి అత్యాశకు బలైందని తెలియని వెర్రి పిచ్చుక రోజూ వచ్చి వెతుక్కుని నిరాశతో వెనక్కి తిరిగిపోతున్న దృశ్యం నిత్యం కనిపిస్తూనేవుంది. మనిషి ప్రకృతి వనరులను అడ్డూఅదుపూ లేకుండా కొల్లగొడుతున్నాడు. మనిషి దురాశ పర్యావరణ కాలుష్యానికి కారణమౌతోంది. ఈ కాలుష్యం వల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం క్షయమవడం, అడవులు క్షీణించడం, వందలాది జంతు, వృక్ష జాతులు నశించిపోవడంతో పర్యావరణం హానికరంగా మారుతోంది. పేర్ల లాభార్జన కోసం అభివృద్ధి పేరుతో సాగిస్తున్న జీవనయానం మనిషిని పతనపుటంచులలో నిలబెట్టింది. 'మానవుడు ముందుచూపు కోల్పోయాడు. భూమిని నాశనం చేస్తున్నాడు' అంటాడు ఆల్బర్ట్ స్విట్జర్. తాజాగా 2018 నుంచి 2022 వరకు– ఈ మూడేళ్లలో దాదాపు 60లక్షల చెట్లు వ్యవసాయ భూముల నుంచి అదృశ్యమయ్యాయని శాటిలైట్ మ్యాపింగ్ అధ్యయనం నిరూపించబడింది. దేశంలో సుమారుగా 56 శాతం వ్యవసాయ భూములు, 22 శాతం అడవులు ఉన్నాయి. 2010 నుండి 2022 వరకు చెట్ల సంఖ్యలో మార్పులను అంచనా వేయడానికి పరిశోధకులు రాపిడ్‌ఐ, ప్లానెట్ స్కోప్ రెండు రిపోజిటరీల నుండి ఉపగ్రహ చిత్రాలను కలిపి చూశారు. అనేక హాట్ స్పాట్ ప్రాంతాలను వ్యవసాయ భూమి చెట్లలో 50 శాతం వరకు కోల్పోయినట్లు గుర్తించారు. చదరపు కిలోమీటరుకి 22 చెట్లు అదృశ్యమయ్యాయి. 'బ్రతికినన్ని నాళ్లు ఫలములిచ్చుటెగాదు/ చచ్చి కూడ చీల్చి ఇచ్చు తనువు/ త్యాగభావమునకు తరువులే గురువులు' అంటారు జంధ్యాల పాపయ్యశాస్త్రి. చెట్టు, పుట్ట, నది, మబ్బు, వర్షం, ఆకాశం ఇలా... ప్రపంచమంతా ప్రకృతి పలవరిస్తే. మానవాళికి ఎంతో మేలు చేస్తున్న ప్రకృతిపై పగబట్టినట్లు చెరబడుతున్నాడు మనిషి. చెట్లను ధ్వంసం చేస్తున్నాడు. నదులను కలుషితం చేస్తున్నాడు. 'నేడు ప్రపంచ సమస్య టెర్రరిజం కాదు... కాలుష్యం' అంటారు దాశరథి రంగాచార్య. వందేళ్ల క్రితం భారత భూభాగంలో 40 శాతంగా వున్న అడవులు– క్రమేణా అంతరించి పోతున్నాయన్నది వాస్తవం. అభివృద్ధి అడవులు కనుమరుగవు తున్నాయన్నది చేదు నిజం. ప్రాణాధారమైన చెట్లను సంరక్షిస్తూ, నరికివేతకు పెరుగుతున్న వృక్షాలను కాపాడుకోవాలి. కలుషితమైపోతున్న ప్రాణవాయువును స్వచ్ఛమైనదిగా మార్చుకోవాలంటే ఇంటింటా చెట్లను నాటాలి. అడవులను సంరక్షించాలి. వృక్షం గమయ అంటూ నినదించాలి.

# గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి



హైదరాబాద్,తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తరవాత పార్మలెంట్ ఎన్నికలు కూడా ముగిసాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచ్, మంగలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్‌ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో సీట్లు సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామంటున్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయాలి. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపట్టాలి. లాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రాసమస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టిస్తున్నారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగిస్తున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్దికి నోచుకోవడం లేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది.

అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్÷–లను బాధ్యులను చేయడం లేదు. అందుకే వ్యక్తిగత మరుగుదొడ్లకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉ ంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. గ్రామ పంచాయతీల్లో సరిపడా పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడం సమస్యలకు కారణమవుతోంది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోతోంది. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు. ఆర్థికంగా బలోపేతం కాగలవు.

# వీరెంత లక్కీ గురూ..మినిస్టర్ బెర్తులు కన్ ఫర్మ్ !?



అమరావతి,ఏపీలో కొందరు నాయకుల హవా అలా ఉంటుంది. వారికి గెలుపు ఓటములతో సంబంధం లేదు. అదే విధంగా వారు ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అవసరమూ లేదు. అవన్నీ లాంచనమే. వారు ఉంటున్న పార్టీ అధికారంలోకి వస్తే చాలు వారు అలా మంత్రులు అయిపోతారు. ఇదంతా జస్ట్ సింపుల్ గా జరిగిపోతుంది. దానికి కారణం అధినేతలతో వారికి ఉన్న సాన్నిహిత్యం. అలాగే వారికి ఉన్న రాజకీయ పట్టు అవసరం ఇత్యాది కారణాలు వల్లనే ఇలా జరుగుతుంది అని అంటున్నారు. ముందుగా అధికార వైసీపీ గురించే మాట్లాడుకుంటే రేపటి రోజున అన్నీ కలసి వచ్చి వైసీపీ రెండోమారు అధికారం చేపడితే కొందరికి కచ్చితంగా మంత్రి పదవులు ఖాయమని అంటున్నారు. ఆ లిస్ట్ లో ఫస్ట్ పేరు వంగా గీత. ఆమె పిఠాపురంలో జనసేన అధినేత పవన్ మీద పోటీ చేస్తున్నారు. ఆమె గెలిస్తే ఎటూ డిప్యూటీ సీఎం పదవిని జగన్ ఆఫర్ చేసి ఉన్నారు. ఒకవేళ ఆమె ఓడి వైసీపీ పవర్ లోకి వచ్చినా ఆమెకు అదే పదవిని జగన్ ఇస్తారు అని అంటున్నారు. అంటే ఆమెను ఎమ్మెల్సీ చేసి అయినా ఆ పదవి కట్టబెడతారు అని అంటున్నారు. దానికి కారణం పిఠాపురంలో పవన్ హవాను అడ్డుకోవడం కోసం అని అంటున్నారు. అంతే కాకుండా తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాను అని జనాలకు చెప్పుకోవడం కోసం అని అంటున్నారు. ఇక ఉమ్మడి క్రిష్ణా జిల్లాలో ఇద్దరు నానీలకు జగన్ మంత్రి పదవులు రెడీ చేసి ఉంచారు అని అంటున్నారు. అందులో ఒకరు కొడాలి నాని. గుడివాడలో ఈసారి ఆయనకు గెలుపు రేఖలు ఎలా ఉన్నాయన్నది చర్చకు వస్తోంది. ఒకవేళ సీన్ రివర్స్ అయి ఆయన ఓటమి పాలు అయినా ఎమ్మెల్సీ ఇచ్చి అయినా కొడాలి నానిని జగన్ మినిస్టర్ గా తీసుకుంటారు అని అంటున్నారు. బలమైన కమ్మ సామాజిక వర్గం నుంచి నాని జగన్ కి ఫుల్ సపోర్ట్ గా ఉన్నారు. ఆ జిల్లా రాజకీయ సామాజిక సమీకరణల వల్ల ఆయన అవసరం ఉంది అని అంటున్నారు. ఇక పేర్ని నానికి కూడా బెర్త్ కన్ ఫర్మ్ అని అంటున్నారు. ఆయన ఈసారి పోటీ చేయలేదు. కుమారుడిని పోటీకి పెట్టారు. కొడుకు గెలిచినా ఓడినా పేర్నికి మంత్రి పదవి ఇచ్చి బలమైన సామాజిక వర్గం నుంచి పార్టీ ప్రభుత్వ గొంతుకగా ఆయన్ని ఉంచుకుంటారు అని అంటున్నారు. అదే విధంగా చూస్తే విడదల రజనీకి బీసీ సామాజిక వర్గం నుంచి గుంటూరు జిల్లాలో తప్పక మరోసారి మంత్రి పదవి దక్కుతుందని అంటున్నారు. ఇక టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే టీడీపీ నుంచి తునికి చెందిన సీనియర్ నేత ప్రస్తుత ఎమ్మెల్సీఎ సీనియర్ మోస్ట్ నేత అయిన యనమల రామక్రిష్ణుడికి ఆర్థిక మంత్రి పదవి రిజర్వ్ చేసి ఉంచారు అని అంటున్నారు. ఆయనను మించిన ఆర్థిక మంత్రి కూడా ఎవరూ లేరు అని ఆయనకే ఆ బాధ్యత అని అంటున్నారు. అదే విధంగా నారా లోకేష్ మంగళగిరిలో గెలుపు గుర్రం మీద ఉన్నట్లుగా అంచనాలు ఉన్నాయి. ఒకవేళ ఆయన పరిస్థితి ప్రతికూలంగా మారి ఓటమి పాలు అయినా కూడా బాబు మంత్రి వర్గంలో కచ్చితంగా మంత్రిగా ఆయనను తీసుకుని కీలక శాఖలు అప్పగిస్తారు అని అంటున్నారు. ఇక పిఠాపురంలో చూస్తే పవన్ కోసం తన సీటునే త్యాగం చేసి జనసేనను గెలిపించేందుకు విశేష కృషి చేసిన వర్మకు కూడా ఎమ్మెల్సీ ఇచ్చి మరీ మంత్రిగా చేయడానికి టీడీపీ అధినాయకత్వం సిద్ధంగా ఉందని అంటున్నారు. అలాగే ఉత్తరాంధ్రా నుంచి అచ్చెన్నాయుడుకు కూడా బెర్త్ కన్ ఫర్మ్ అని అంటున్నారు. ఇలా రెండు పార్టీలలో కూడా గెలుపు పోటలు పక్కన పెట్టి మరీ మంత్రులు అయ్యే లక్కీ వీరికే ఉంది అంటున్నారు.

# జూన్ 8న చేపప్రసాదం పంపిణీ..వెల్లడించిన బత్తిన కుటుంబ సభ్యులు

హైదరాబాద్, మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది.. బత్తిని కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం అందిస్తున్నారు. ఈ ఏడాదికూడా చేప ప్రసాదం పంపిణీకి బత్తిని ఫ్యామిలీ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాలను వారు మీడియాకు వెల్లడించారు. ఈ ఏడాది మృగశిర కార్తె జూన్ 8న శనివారం ఉదయం పదకొండు గంటలకు ప్రవేశిస్తుంది. జూన్ 8 ఉదయం పదకొండు గంటల నుంచి జూన్ 9వ తేదీ ఉదయం పదకొండు గంటల వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ జరుగుతుందని తెలిపారు. చేప ప్రసాదం పూర్తిగా ఉచితంగా భక్తులకు అందిస్తామని అన్నారు. వివిధ ఫౌండేషన్ల సహకారంతో.. మెడికల్ సర్వీస్, భోజన సౌకర్యం, మంచి నీటి సరఫరా 24 గంటల పాటు ఉచితంగా భక్తులకు ఇస్తామని చెప్పారు. ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు చేప మందు ప్రసాదాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. చేప ప్రసాదం పంపిణీకి గత ప్రభు త్వాలు అన్ని ఏర్పాట్లు చేసిన విధంగానే.. ఈ ప్రభుత్వాన్నిసైతం తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# పోలవరంతోనే సమస్యలు తీరుతాయి

కడప, రాయలసీమవాసుల ఉద్యమ ఫలితంగానే పోలవరం ప్రాజెక్టు వచ్చిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అన్నారు. అందువల్ల రాయలసీమలోని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయి నీటి వాటా పొందే వరకు నిరంతర పోరాటాన్ని చేయాలన్నారు. రాయలసీమకు సాగునీటిపై చట్టబద్ధ హక్కు కల్పించాలని, సీమ ప్రాజెక్టులను నిర్మించాలని ఉద్యమాన్ని తీవ్రతరం చేసినప్పుడు ఏవో ఒక ప్రాజెక్టును ప్రారంభించడం ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందన్నారు. కొత్తగా ఏర్పడే ప్రభుత్వం పోలవరంపై ముందు శ్రద్ద పెట్టాలని అన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కూడా అలాంటిదేనన్నారు. ఈ పథకం ద్వారా రాయలసీమ శాశ్వతంగా సస్యశ్యామలం అవుతుందని పేర్కొనడం అవాస్తమన్నారు. రాయలసీమ సాగునీటి సాధన ఉద్యమ ప్రభావాన్ని నీరుగార్చేందుకే జగన్ ప్రభుత్వం తాత్కాలిక పథకాలను హడావుడిగా ప్రారంభించింని విమర్శించారు. తెలుగుగంగ, ఎస్సార్బీసీ, కేసీ కెనాల్, కుందూ, ఆయకట్టు పరిరక్షణకు హామీ దక్కాల్సి ఉందన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా అనంతపురం జిల్లాలోని 1.18 లక్షల ఎకరాలు, జిల్లాలోని 80 వేల ఎకరాలు, హెచ్చెల్సీ కింద 2.95 లక్షల ఎకరాలకు, కేసీ కెనాల్ కింద 2.65 లక్షల ఎకరాలకు నీరందుతుందా అని ప్రశ్నించారు. గోదావరికి, కృష్ణా జలాలను మళ్లించే దుమ్ముగూడెం ప్రాజెక్టు గురించి ఎవరూ ప్రశ్నించడం లేదని విమర్శించారు.

# మిర్చి రైతులకు స్టోరేజీలను ఇవ్వాలి

గుంటూరు,మిర్చి రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ చేపట్టాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ధర తగ్గిపోతుందని శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసుకుందామంటే వాటి యజమానులు కూడా ఇష్టారాజ్యంగా అద్దెలు పెంచారని జిల్లా రైతు సంఘం నాయకులు విమర్శించారు. అక్రమంగా వసూళు చేస్తున్నా అధికారులు, పాలకవర్గం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధిక కమీషన్, మచ్చుల పేరుతో మిర్చియార్డులో అధిక వసూళ్ల దోపిడీని అరికట్టాలని అన్నారు. ఇప్పటినుంచే చర్యలు తీసుకుని వచ్చే మార్కెట్ నాటికి పక్కా ప్రణాళిక అమలు చేయాలన్నారు. కోల్డ్‌స్టోరేజ్‌లో సన్న, చిన్నకారు రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని, మార్క్‌ఫెడ్‌కు వేయి కోట్లు కేటాయించి కొనుగోళ్లు ప్రారంభించాలని అన్నారు. అలాగే కల్తీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు రూ.50 వేలు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు, దళారులు, మిల్లర్లు కుమ్మక్కై రైతుల పుట్టి ముంచేశారన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్క నెల్లూరులోనే రూ.3 వేల కోట్లు దోచుకున్నారని సోమిరెడ్డి అన్నారు. ఈ స్కామ్‌పై సీఐడీ కాదు సీబీఐ లేదా జ్యూడిషియల్ ఎంక్వయిరీ జరిపితేనే నిజాలు నిగ్గు తేలుతాయని సోమిరెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మిల్లర్లు మాయచేసి రైతులను నిలువునా ముంచుతు న్నారని కృష్ణా జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పట్టపు నాని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లుల యజమానులు బయటి జిల్లాల నుంచి లారీలకొద్దీ ధాన్యాన్ని తెచ్చి నకిలీ రైతుల పేర్లతో బియ్యం చూపుతున్నారని, బిల్లులు చేసుకుంటున్నారన్నారు. ఒక మిల్లుకు రెండు కోట్ల రూపాయల మేర బ్యాంకు గ్యారెంటీ ఉంటే స్థానిక రైతులకు కోటి రూపాయల బిల్లులు చేసి, మిగిలినవి తమకు నచ్చిన రైతుల పేర్లతో చేసుకుంటున్నారని, ఈ అంశంపై రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మిల్లర్లు చేస్తున్న మోసం కారణంగా మూడు నెలలకు కూడా రైతులకు బిల్లులు అందట్లేదని, పెట్టుబడికి అధిక వడ్డీలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఈ తరహా మోసాలపై టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటుచేసి విచారణ చేయించాలని కోరారు.

# డిఫెన్స్ లో బీజేపీ !

న్యూఢిల్లీ,అరవింద్ కేజ్రీవాల్ చేస్తున్న అప్టూ డేట్ పాలిటిక్స్ తో ఎన్డీయే కూటమికి కొత్త ట్రబుల్స్ వస్తున్నాయి. మొదటి మూడు దశల పోలింగ్ సమయానికి జైలులో ఉన్న ఢిల్లీ సీఎం ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ మీద బయటకు వచ్చారు. ఆ తరువాత ఆయన ఎన్నికల ప్రచార సభలలో మధ్యాహ్న మార్తాండుడు మాదిరిగా చెలరేగిపోతున్నారు. తన అమ్ములపొదిలో ఎన్నో అస్త్రాలను తీసుకుని వచ్చిన ఆయన ఒక్కో దానిని పాశుపతాస్త్రం చేసి బీజేపీ మీద వరసగా సంధిస్తున్నారు. ఆయన రాకతో ఆయన ప్రచార ధాటితో ఇండియా కూటమికి సరికొత్త జోష్ వచ్చింది. అదే సమయంలో ఎన్డీయే కూటమి ఏపక్షంగా సాగించాలనుకున్న ప్రచారానికి గట్టి బ్రేకులు వేసినట్లు అయింది. కొన్ని సందర్భాల్లో బీజేపీ డిఫెన్స్ కూడా పడుతోంది. కాషాయ దళం ఎపుడూ విపక్షాన్ని డిఫెన్స్ మోడ్ లో ఉంచి తన రాజకీయ వ్యూహాలను అమలు చేస్తూ ఉంటుంది. విపక్షాలు ఆ వ్యూహంలో చిక్కుకుని విలవిలలాడుతున్న వేళ కాగల కార్యాన్ని బీజేపీ చక్కగా నెరవేర్చుకుంటుంది. ఈసారి మాత్రం సీన్ రివర్స్ అవుతోంది. బీజేపీని సక్సెస్ ఫుల్ గా డిఫెన్స్ లోకి నెట్టడంలో కేజ్రీవాల్ మంచి టాలెంట్ ని చూపిస్తున్నారు. ఆయన సంధిస్తున్న ప్రశ్నలు కానీ ఆయన చూపిస్తున్న దూకుడు కానీ అధికార ఎన్డీయే కూటమికి ఇబ్బందిగానే మారుతోంది. నిజానికి 543 ఎంపీ సీట్లు ఉన్న దేశంలో ఆప్ పోటీ చేస్తున్నవి జస్ట్ 22 ఎంపీలు మాత్రమే. ఇక ఢిల్లీ పంజాబ్ లలో ఆప్ అధికారంలో ఉంది. గుజరాత్, యూపీ వంటి చోట్ల తన ప్రభావాన్ని బాగా చూపిస్తోంది. రెండేళ్ళ క్రితం జరిగిన గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ తొలిసారి పోటీ చేసి ఏకంగా ఏడు శాతం ఓట్లను సాధించింది. ఈసారి కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని మోడీ అమిత్ షాల సొంత రాష్ట్రంలోనే కేజ్రీవాల్ సవాల్ చేస్తున్నారు. ఇక ఆయన ఎన్నికల ప్రచారంతో బీజేపీ ఎంతో కొంత ఆత్మ రక్షణలో పడినట్లుగా తెలుస్తోంది. మోడీ అమిత్ షాల వల్ల బీజేపీలోని సీనియర్లు ఎలా ఇబ్బందులు పడ్డారు. ఎంత మది తెర వెనక్కి నెట్టబడ్డారు అన్నది కేజ్రీవాల్ సభలలో ఏకరువు పెడుతున్న తీరుతో బీజేపీలోనూ అలజడి రేపుతున్నారు. సీనియర్ నేతలు ఎల్కే అద్వానీ మురళీ మనోహర్ జోషీ ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నిస్తున్నారు. అలాగే నితిన్ గడ్కరీ, కర్నాటక మాజీ సీఎం యడ్యూరప్ప సహ దేశంలోని సీనియర్ లీడర్లకు చాకచక్యంగా మోడీ షా ద్వయం పక్కన పెట్టగలిగిందని ఆయన ఆరోపిస్తున్నారు. తాను గత ఎన్నికల్లో చెప్పింది చెప్పినట్లుగా జరిగిందని అప్పట్లో మోడీ మళ్ళీ గెలిస్తే అమిత్ షా దేశానికి హెూం మంత్రి అవుతారు అని చెప్పాను అంటూ కేజ్రీవాల్ గుర్తు చేశారు. ఈసారి మోడీని గెలిపిస్తే అమిత్ షా దేశానికి ప్రధాని అవుతారు అంటూ కేజ్రీవాల్ చేస్తున్న ప్రచారం బీజేపీ ఎన్నికల ప్రచార రోడ్ మ్యాప్ నే పూర్తిగా మలుపు తిప్పేసింది. దాంతో పాటుగా రాజ్ పుట్ వర్గాలను ఆయన వెనకేసుకుని వస్తున్నారు. ఆ వర్గానికి చెందిన యోగీని సీఎం పదవి నుంచి దించేస్తారు అని కూడా జోస్యం చెబుతున్నారు. దీంతో బలమైన రాజ్ పుట్ ఓట్లు ఇండియా కూటమి వైపుగా ట్రావెల్ కావడానికే అరవింద్ కేజ్రీవాల్ ఈ రకమైన ప్రకటనలు చేస్తున్నారు అని అంటున్నారు. దేశంలో బీజేపీని ఎదుర్కోనేది ఆప్ మాత్రమే అని అందుకే తమ పార్టీని లేకుండా చేయాలని బీజేపీ చూస్తోందని కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కరవు

అమరావతి, దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం కోసం ప్రచారం ఉధృతం చేసినా ఆశించన లక్ష్యాన్ని చేరుకోవడం లేదు. గ్రామసీమల్లోని 42 శాతం జనాభాకు నేటికీ మరుగుదొడ్లు కరవైన పరిస్థితిలో, కేంద్రంతో పాటు రాష్ట్రప్రభుత్వాలూ వాటి నిర్మాణ నిర్వహణల్ని ఓ సవాలుగా భావిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలోని మెదక్‌తో సహా ఎనిమిది జిల్లాల్ని ఓడీఎఫ్‌లుగా ప్రకటించింది. వార్డు కమిటీలు, స్వయంసహాయక సంఘాలు, పట్టణ సమాఖ్యల ఉమ్మడి కృషితో జనగామ అనతికాలంలోనే లక్ష్యం సాధించింది. కూలిపనులు చేసి సంపాదించిన సొమ్ముతో మరుగుదొడ్లు నిర్మించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు వాసులు ఇతర ప్రాంతాలవారికి ఆదర్శ ప్రాయులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో 46శాతం ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగిస్తున్నారు. దీనికి తోడు పరిశుభ్రతకు సంబంధించిన పనులు తమకు సంబందించినవి కావన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రతా సాధనలో భాగంగా, శౌచాలయ వ్యవస్థపై ఎనలేని కేంద్రం శ్రద్ధ చూపుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత ఊళ్లు, ఇంటింటా మరుగుదొడ్లు' ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికి మూడేళ్లు గడిచాయి. ఏపీ ప్రభుత్వం వివిధ విభాగాలతో ప్రచార బృందాల్ని ఏర్పాటు చేసి, మారుమూల గ్రామాలకీ పంపించీ అవగాహన పెంచేందుకు కృషిచేసింది. ఏపీలోని 1410 గ్రామాలు బహిర్భూమి సమస్య నుంచి సంపూర్ణంగా బయట పడ్డాయని కేందప్రభుత్వ ఆధ్వర్యంలోని పారిశుధ్య మంత్రిత్వశాఖ ఇదివరకే వెల్లడించింది. ఏపీలో ఇప్పటికే లక్షల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటి ఏర్పాటు తో పాటు వినియోగమూ ముఖ్యమంటూ వందల సంఖ్యలో సదస్సులు నిర్వహించారు. పాఠశాలల్లో మరుగదొడ్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ప్రాథమ్యంగా ప్రకటించింది. నాడునేడుతో పాఠశాలలను అభివృద్ధి చేసింది. ప్రభుత్వాల, ప్రజల ఆలోచనా ధోరణిని బట్టే శౌచాలయ నిర్మాణ పక్రియ ముందుకు సాగుతుంది. ఉమ్మడి భాగస్వామ్యమే స్వచ్ఛతను, శుభ్రతను సాకారం చేస్తుంది. అందుకు అనుగుణంగా అవసరమైతే కఠినచర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతకు సంబంధించి ప్రజల్లో చైతన్యంతో పాటు కఠిన నిబంధనలు అమల్లోకి రావాలి. దీనిని తప్పనిసరి చేయడం ద్వారానే లక్ష్యం సాధించగలం. ప్రజల్లో నిర్లిప్తత తొలగాలి. పరిశుభ్రత పాటించకపోతే వ్యక్తిగతంగా తమకు, తద్వారా సమాజానికి చేటు జరగుతుందన్న విషయం ప్రచారం చేయాలి. ప్రజలను నిరంతర చైతన్యం చేయడం ద్వారానే సంపూర్ణ స్వచ్ఛత సాధించగలమని గుర్తించాలి.

# 10 ఏళ్లు...

హైదరాబాద్ : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ విభజన జరిగి పది సంవత్సరాలు పూర్తి కానున్నాయి. కానీ,ఆస్తుల విభజన, విద్యుత్ బిల్లుల బకాయిలు వంటి పలు సమస్యలు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ మధ్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయి. మరొక వైపు హైదరాబాద్‌కు జూన్ 2 నుంచి ఉమ్మడి రాజధాని హోదా ముగియనున్నది. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 ప్రకారం, హైదరాబాద్ ఇక తెలంగాణకే చెందుతుంది. అధికార వర్గాల స మాచారం ప్రకారం, రెండు రాష్ట్రాల మధ్య చట్టంలోని షెడ్యూల్ 9, షెడ్యూల్ 10లో వివిధ సంస్థలు, కార్పొరేషన్ల విభజన పూర్తి కాలేదు. పలు ఏకాభిప్రాయం లేకపోవడమే అందుకు కారణం. ఎపి పునర్విభజన చట్టం ప్రకారం, 89 ప్ర భుత్వ కంపెనీలు, కార్పొరేషన్లను తొమ్మిదవ షెడ్యూల్‌లో పొందుపరిచారు. లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విత్తనాల అభివృద్ధి కార్పొరేషన్, ఆంధ్ర ప్రదేశ్ వాటి రాష్ట్ర వ్యవసా య పారిశ్రామి క అభివృద్ధి కార్పొరేషన్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల వంటి ప్రభుత్వ ఆధ్వర్యంలో కంపెనీలు, కార్పొరేషన్లు ఉన్నాయి. చట్టం పదవ షెడ్యూల్‌లో ఎపి రాష్ట్ర సహకార యూనియన్, పర్యావరణ రక్షణ శిక్షణ, పరిశోధన సంస్థ, ఎపి అకాడమీ అకాడమీ, సత్పరిపాలన కేంద్రం, ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ అకాడమీ 107 శిక్షణ సంస్థలు/ కేంద్రాలు ఉన్నాయి. విశ్రాంత ప్రభుత్వ అధికారి శీలా భిడే సారథ్యంలోని నిపుణుల కమిటీ షెడ్యూల్ 9, 10 సంస్థల విభజనపై సిఫార్సులు సమర్పించినా ఆ వ్యవహారం అపరిష్కృతంగానే ఉంది. విభజన తరువా త విద్యుత్ తరువాయి 10లోసరఫరాకు సంబంధించిన బకాయిల చెల్లింపుపై వివాదంలో రెండు రాష్ట్రాలు చికుకున్నాయి. తుది కోసి నిరీక్షిస్తున్న అంశాలలో ఉద్యోగుల బదలీ ఒకటి. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి కేటాయించిన మిగులు (144 మంది) తెలంగాణ ఉద్యోగులను తిరిగి తెలంగాణకు రప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తాము శనివారం (18న) ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఒక వినతిపత్రం సమర్పించినట్లు తెలంగాణ ఎన్‌జిఐఒల యూనియన్ హైదరాబాద్, అధ్యక్షుడు ఎం జగదీశ్వర్ ఆదివారం 'పిటిఐ'తో చెప్పారు.ఆ ఉద్యోగులు 2014 నుంచి ఏపీలో పని చేస్తున్నారు. మరొక ఉదాహరణ %ఠ% ప్రభుత్వ ఆధ్వర్యంలోని రోడ్ రవాణా సంస్థ ఆస్తులపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడం. హైదరాబాద్‌లోని కార్పొరేషన్ ఆస్తులలో వాటాను ఎపి కోరిందని, అయితే టిఎస్ఆర్‌టిసి దానిని అంగీకరించలేదని టిఎస్ఆర్‌టిసి సీనియర్ అధికారి ఒకరు పిటిఐకి తెలిపారు. హెడ్‌క్వార్టర్స్‌కు షీలా భిడే కమిటీ ఇచ్చిన నిర్వచనం ప్రకారం ఆ ఆస్తులు తమకే చెందాలని టిఎస్ఆర్‌టిసి భావిస్తోంది. ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదలీ, పునరావాసం సామరస్యపూర్వకంగా పరిష్కరించవలసి ఉందని అధికారులను ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సమస్యలను తీసుకున్నారు. రెండు రాష్ట్రాల మధ్య రాజీ ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఇతర పెండింగ్‌లో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించే విధంగా వ్యవహరించాలని అధికారులతో ఆయన చెప్పారు. ఇతర విషయాలతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ మధ్య పెండింగ్‌లో ఉన్న సమస్యలు, ఇతర సంబంధిత వ్యవహారాలను చర్చించేందుకు శనివారం (18న) రాష్ట్ర క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం సంకల్పించింది.అయితే, లోక్‌సభ ఎన్నికలకు ప్రవర్తన నియమావళి దృష్టా ఎన్నికల కమిషన్ (ఇసి) నుంచి రావలసిన అనుమతి శనివారం రాత్రి వరకు రానందున క్యాబినెట్ సమావేశం నిర్వహించలేకపోయారు. ఇసి అనుమతి పొందిన తరువాత క్యాబినెట్ సమావేశం నిర్వహణకు సిఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు నిర్ణయించారు. పూర్వపు యుపిఎ హయాంలో 2014 ఫిబ్రవరిలో పార్లమెంట్‌లోఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని ఆమోదించడంతో తెలంగాణ 2014 జూన్ 2న ఉనికిలోకి వచ్చినప్పుడు దశాబ్దాల తరబడి సాగిన డిమాండ్ నెరవేరింది. 2014 జూన్ 2 నుంచి పది సంవత్సరాల కాలానికి రెండు రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను చేశారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నగరం 2024 జూన్ 2 నుంచి తెలంగాణకే రాజధానిగా ఉంటుంది. హైదరాబాద్ రెండు రాష్ట్రాలకు 2024 జూన్ 2 వరకు ఉమ్మడి రాజధాని అయినప్పటికీ టిడిపి అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు ఎపి ముఖ్యమంత్రి అయినప్పుడు 2016లో ఆంధ్ర ప్రదేశ్ సచివాలయాన్ని, దాదాపు మొత్తం రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని ఎపిలోని అమరావతికి మార్చారు.అమరావతిని పర్యావరణ హిత ప్రపంచ శ్రేణి రాజధానిగా అభివృద్ధి చేయడానికి చంద్రబాబు నాయుడు సంకల్పించారు.

# రాజకీయమా? అసహనమా?



న్యూఢిల్లీ, రెండు పర్యాయాలు దేశానికి ప్రధానిగా, దశాబ్దకాలం ముఖ్యమంత్రిగా పనిచేసి, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారంలో చేస్తున్న విమర్శలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి తన హోదా, స్థాయి విస్మరించి ఎన్నికల ప్రచారంలో మాట జారుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మూడవ సారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఏ స్థాయి విమర్శలకైన సిద్ధపడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల ప్రచారం ప్రారంభం నుంచే మోదీ వ్యూహాత్మకంగా విపక్షాలను తూలనాడుతున్నారని కాంగ్రెస్, ఇతర ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ముందుగా ఏదో నాలిక తడుబడుతున్నట్లు భావించగా రానురాను ప్రధాని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో ఆరోపణ, విమర్శ చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారనే మండిపడుతున్నారు. స్థానికంగా విపక్షాలను చులకన చేస్తూ ఒక్క బీజేపీ, తమ పాలన మాత్రమే దేశ ప్రజలకు శరణ్యమనే స్థాయిలో తీవ్ర విమర్శలు చేయడం పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇదంతా ప్రణాళిక బద్ధంగా ప్రారంభించిన ప్రచారంగా భావిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పరుష పదజాలాన్ని, ఆరోపణల తీవ్రత పెంచుతూ బీజేపీ మాత్రమే శ్రీరామ రక్ష అనే స్థాయిలో ప్రచారం చేస్తున్నారు. దీనికి తగిన స్థాయిలో హెూంమంత్రి అమిత్ షా సైతం జతగూడినట్లు భావిస్తున్నారు.

ఆత్మరక్షణా? అసహనమా?

ప్రధాని, హెూం మంత్రి విపక్షాలపై రాష్ట్రానికో తరహాలో చేస్తున్న విమర్శలు ఆత్మరక్షణతో కూడినవా? లేక దేశంలో బీజేపీకి నెలకొన్న ప్రతికూల పరిస్థితి నుంచి ఏర్పడిన అసహనమా? అనే చర్చ రాజకీయవర్గాల్లో సాగుతోంది. ప్రజా సమస్యలు, పదేండ్లు అధికారంలో ఉండి తామేమి చేశామో మాటమాత్రంగా మాట్లాడకుండా వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు చేయడం బలహీనతగా చెబుతున్నారు. ఇదంతా ఒక పద్ధతి ప్రకారం సాగిస్తూ రాజకీయ చర్చ, దేశ సమస్యలు, తమ పదేండ్ల పాలనపై ప్రజల్లో చర్చ సాగకుండా విద్వేషపూరిత, మతపరమైన విశ్వాసాలకు సంబంధించిన అంశాలు లేవనెత్తుతున్నారనే చర్చసాగుతోంది. ఇందులో ఇండియా కూటమిలోని ప్రధాన భాగస్వామ్య పార్టీలైన కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్, ఇతర కూటమి భాగస్వామ్యపక్షాలను టార్గెట్ చేస్తున్నారు.

మావోయిస్టుల మెనిఫెస్టో

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మెనిఫెస్టోను ఉద్దేశించి ఇదంతా మావోయిస్టు అనుకూలంగా, అర్బన్ నక్సలైట్ల ప్రణాళికను తలపిస్తుందని మోదీ, అమిత్ షా విమర్శించారు. బీజేపీ ప్రకటించిన మెనిఫెస్టో అంశాలు ప్రచారంలో చెప్పకుండా ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో పై విరుచుకపడుతున్నారని రాజకీయ విశ్లేషకులు విమర్శిస్తున్నారు. తాజాగా ఇదే విషయమై మాట్లాడుతూ రాహుల్ వాడే భాష మావోయిస్టుల భాషలా ఉందిని విమర్శించారు. కాంగ్రెస్‌కు, జేఎంఎం లకు అభివృద్ధి గురించి ఏమీ తెలియదని, పరిరిశ్రమలు, వ్యాపారవేత్తలను రాహూల్ వ్యతిరేకిస్తున్నారంటూ జార?ండ్ లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని విమర్శించారు.కాంగ్రెస్, మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టే వారు, పారిశ్రామికవేత్తలు 50 సార్లు ఆలోచిస్తున్నారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. కాంగ్రెస్‌కు, జార?ండ్ ముక్తి మోర్చా (జేఎంఎం)లకు అభివృద్ధి గురించి ఏమీ తెలియదని ప్రతిచోటా అబద్ధాలు మాట్లాడటమే తెలుసునని విమర్శించారు. ప్రజల సంపదను ఎక్సరే తీసి దోచుకోవడమే వారి లక్ష్యమని మోడీ ఆరోపించారు. రాజకీయ విమర్శల స్థానంలో దూషణలకు దిగుతున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు.ప్రచారం ప్రారంభంలోనే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందూ స్త్రీ మెడలోని పుస్తెలను కూడా లాక్కొని ముస్లింలకు పంచుతారని ఆరోపించడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి. హిందువుల ఆస్తులు ముస్లింలకు కట్టబెడుతారంటూ చేసిన ఆరోపణలపై తెలంగాణ సీఎం తీవ్రంగా ప్రతిస్పందించారు. చట్టాన్ని కాదని ఎవరి ఆస్తైనా మరొకరికి ఇచ్చే పరిస్థితి ఉంటుందా? అంటూ ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు లాక్కోవాలని ఇండియా కూటమి భావిస్తున్నదని ఆరోపించారు. ముస్లింలకు వెనుకబడిన తరగతుల కింద ఇస్తున్న రిజర్వేషన్లను చూపి విమర్శలు చేస్తున్నారు. మండల్ కమిషన్ సిఫారసుల ప్రకారం వీపీ సింగ్ బీసీల రిజర్వేషన్లు పెంచితే అడ్డుకున్నది బీజేపీ కాదా? అంటూ ప్రశ్నిస్తున్నారు.

400 సీట్లూ.. నాలుగు దశల్లో 270 సీట్లు

మూడవ దశ ఎన్నికల ప్రచారం ప్రారంభం నుంచే బీజేపీ వ్యూహాత్మకంగా ఈ సారి తమకు 400 స్థానాలొస్తాయంటూ ప్రచారాన్ని ప్రారంభించారు. గతంలో ఎన్నడూలేని విధంగా దక్షిణాది రాష్ట్రాల్లో మోదీ ప్రచారం కొనసాగించారు. 400 స్థానాలొస్తాయా? రాదా? అనేది పక్కన పెడితే బీజేపీ స్థానంలో మోదీ, మోదీ గ్యారంటీ, 400 స్థానాలే ప్రచారంగా చేపట్టారు. ప్రచార సరళిపై బీజేపీ సమిష్టి నాయకత్వాన్ని ఆశించే నాయకులు సైతం ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ స్థానంలో వ్యక్తిని ప్రమోట్ చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇక ప్రస్తుతం నాలుగు విడుతల పోలింగ్ మాత్రమే జరిగింది. ఇందులో బీజేపీ 270 సీట్ల మైలురాయి దాటేసిందని, 400 దాటడానికి పరుగులు తీస్తున్నదని శుక్రవారం ఒడిషా ప్రచారంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చెప్పడం ఆశ్యర్యానికి గురిచేస్తోంది. తెలంగాణ ప్రచారంలో సైతం 150 స్థానాలకు చేరుకున్నామని ప్రకటించారు. నాలుగు దశల్లో 102ం89ం93ం95 కలిపి మొత్తం 379 స్థానాలకు ఇప్పటివరకు పోలింగ్ పూర్తయ్యింది. వీటిలోనే బీజేపీకి 270 సీట్లు దాటుతాయని చెప్పడం విడ్డూరంగా ఉన్నది.

ప్రధాని రెచ్చగొట్టే విమర్శలు?

అధికార బీజేపీకి ప్రతికూల పవనాలు వీస్తున్నందున మోదీ తప్పుడు విమర్శలు చేస్తున్నారంటున్నారు. ప్రధాని మోదీ కాంగ్రెస్, సమాజ్‌వాదీపార్టీలను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే అయోధ్య రామమందిరంపైకి బుల్డోజర్లు పంపిస్తాయని, బాలరాముడు మళ్లీ టెంట్‌లెకి వెళ్లాల్సి వస్తుందని హిందూ ఓటర్లలో భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) మరికొన్ని నెలల్లో భారత్‌లో విలీనమౌతుందని ప్రకటించడం గమనార్హం. 500 సంవత్సరాల రాముని గుడి నిర్మాణం తామే చేపట్టామంటూ ఈ గుడి ప్రారంభానికి ఇండికూటమి నేతలు దూరంగా ఉన్నారంటూ విమర్శించడం గమనార్హం.బీజేపీ వ్యతిరేక పార్టీ నేతలను టార్గెట్ చేసి వారిపై తీవ్ర ఆరోపణలు, అవినీతి పార్టీలు, వ్యక్తులంటూ ఆరోపణలు చేయడం గమనార్హం. కేజ్రీవాల్, ఉద్ధవ్, పవార్, రేవంత్, మమత లను ప్రధాని టార్గెట్ చేసి విమర్శించారు. ప్రధాని తీరుపై ఇప్పటికే పలువురు విమర్శిస్తున్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా మోదీ వ్యాఖ్యలు చేస్తున్నారని, రామాలయం కూల్చివేత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఇదిలా ఉండడగా 400సీట్ల ప్రచారంతో బీజేపీ మైండ్ గేమ్ ఆడుతోందని సీపీఐ కార్యదర్శి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సారి మోదీ ప్రభుత్వ పతనం ఖాయమంటూ జోస్యం చెప్పారు.

# తూర్పు తీర్పే..రాష్ట్ర తీర్పు!




అమరావతి,ఆంధ్రప్రదేశ్ లో ప్రజల తీర్పు ఎలా ఉందో చెప్పడానికి ఒక్క ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఫలితం చూస్తే సరిపోతుందని అంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచీ ఇదే ఒరవడి కొనసాగుతూ వస్తోంది. విభజన ఆంధ్రప్రదేశ్ లో జరిగిన రెండు ఎన్నికలలోనూ తూర్పు గోదావరి జిల్లా ప్రజల ఆదరణ పొందిన పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ సారి కూడా అదే జరుగుతుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. మరి ఈ సారి తూర్పు ప్రజల దీవెన ఎవరికి ఉంది అంటే.. జిల్లాలో గెలపు ఓటములను ప్రభావితం చేయగలిగేలా రెండు సామాజిక వర్గాల మొగ్గు ఎటువైపు ఉందంటే అది సరిపోతుందంటున్నారు.జిల్లాలలో కాపు, సెట్టిబలిజ సామాజిక వర్గాల ప్రభావం అధికంగా ఉంటుంది. ఈ రెండు సామాజిక వర్గాల్లో శెట్టిబలిజ సామాజిక వర్గం బీసీల కిందకి వస్తుంది. సంప్రదాయకంగా శెట్టిబలిజలు అంటే బీసీలు తెలుగుదేశం పార్టీతోనే ఉంటూ వస్తున్నారు. మధ్యలో ఒకటి రెండు సార్లు ఈ జిల్లాలో వారి మొగ్గు వేరే పార్టీవైపు మళ్లినా అది తాత్కాలికమే. ఎందుకంటే శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన వారిలో అత్యధికులు చిన్న చిన్న చేతి వృత్తులు చేసుకుంటూ పొట్టపోసుకునే వారు. వారికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచీ అండగా నిలుస్తూ వచ్చింది. ఆదరణ వంటి పథకాల ద్వారా చేతి వృత్తుల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు దోహదపడింది. అలాగే రాజకీయంగా కూడా వారి ఎదుగుదలకు తెలుగుదేశం అండగా నిలిచింది. ఇక కాపు సామాజికవర్గం విషయానికి వస్తే.. ఈ సారి కాపు సామాజికవర్గం మొత్తం జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు మద్దతుగా నిలిచారు. అంటే తెలుగుదేశం కూటమికి అనుకూలంగా ఆ సామాజికవర్గం నిలిచిపోయింది. ఒక అంచనా ప్రకారం కాపుసామాజిక వర్గ ఓటర్లలో 70 శాతం మందికి పైగా ఈ సారి తెలుగుదేశం క్షేత్రస్థాయి నుంచి అందుతున్న సమాచారం మేరకు కాపు నేత పథకం లబ్ధిదారులైన మహిళలు కూడా ఈ సారి తెలుగుదేశం కూటమికే జై కొట్టారు. 2017లోనూ కూటమి ప్రభావం ఏమిటన్నది చవి చూసిన జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో విజయం సాధించి అధికారంలోకి వచ్చిన క్షణం నుంచీ బీసీలను తెలుగుదేశం పార్టీకి దూరం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. బీసీల కోసం కార్పొరేషన్లు పెట్టారు. అయితే వాటి ద్వారా అందిన ఆర్థిక సహాయం ఏమీ లేదనుకోండి అది వేరే విషయం. ఇక శెట్టిబలిజ సామాజిక వర్గాల్లో గౌడ, యాత, ఈడిగ వంటి ఉపకులాల వారు ఆర్థికంగా మెరుగైన స్థితిలో ఉంటారు. ఈ ఉప కులాలకు చెందిన వారంతా ప్రధానంగా మద్యం వ్యాపారం అంటే బార్లూ, వైన్ షాపులు నిర్వహించే వారు. జగన్ మోహన్ రెడ్డి మద్యం విధానం కారణంగా వీరంతా బాగా దెబ్బతిన్నారు. కాకినాడ రూరల్, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట ప్రాతాలలో వీరి జనాభా ఎక్కువ. అలాగే పి.గన్నవరం, ముమ్మిడివరం, కొత్తపేట, రామచంద్రాపురం, అమలాపురం, రాజోలులలో కూడా వీరు చెప్పుకోదగ్గ సంఖ్యలో ఉన్నారు. అదే విధంగా అనపర్తి, రాజమహేంద్రవరంలలో కూడా వారి ప్రభావం కనిపిస్తుంది. చివరి క్షణంలో కూటమిని దెబ్బ కొట్టేందుకు జగన్ జిల్లాలో శెట్టిబలిజలకు ఎక్కువ స్థానాలు కేటాయించడం ద్వారా వారి మద్దతు సాధించాలన్న ప్రయత్నం చేశారు. రాజమహేంద్రవరం రూరల్, రాజమహేంద్రవరం సిటీ, రాజమహేంద్రవరం లోక్ సభ నియోజకవర్గాల్లో జగన్ శెట్టిబలిజ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులకు టికెట్లిచ్చారు. అదే సమయంలో సీట్ల సర్దుబాట్ల కారణంగా తెలుగుదేశం కూటమి శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన వారికి పెద్దగా సీట్లు కేటాయించడానికి అవకాశం లేకుండా పోయింది. ఇది తమకు లాభిస్తుందని వైసీపీ ధీమాగా ఉంది. అయితే క్షేత్రస్థాయి నుంచి అందుతున్న సమాచారం మేరకు కాపు, శెట్టిబలిజ సామాజికవర్గాలు తెలుగుదేశం కూటమివైపే ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మొగ్గు తెలుగుదేశంవైపే ఉందని పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు.

## పండుకునే పరుపుల్లో నోట్ల కట్టలు

ఆగ్రా,పేదవాడు డబ్బు సంపాదించటం కోసం రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడుతుంటే, ఉన్నోడు మాత్రం డబ్బును ఎక్కడ దాచాలో కూడా తేలిక సతమతం అవుతున్నాడు.మాములుగా డబ్బును ఇంట్లో బీరువాలో దాచుకుంటాం, మరీ ఎక్కువ ఉంటే బ్యాంక్లో డిపాజిట్ చేస్తాం. కానీ, ఇంట్లో మంచం మీద పరుపులా పరచడం ఎప్పుడైనా చూశారా. ఆగ్రాలో ఐటీ అధికారులు జరిపిన సోదాల్లో చోటు చేసుకున్న ఘటన చూస్తే అవాక్కవుతారు. ఆగ్రాలోని ఓ షూ వ్యాపారి ఇంట్లో ఐటీ అధికారులు జరిపిన సోదాల్లో కట్టల కొద్దీ డబ్బు బయటపడింది. ఒకటి కాదు రెండు కాదు, ఏకంగా 60కోట్ల రూపాయల డబ్బు మంచం మీద పరుపులా పరిచి ఉండటం చూసి అధికారులు సైతం అవాక్కయ్యారు. కట్టలు కట్టలుగా బయటపడ్డ డబ్బును అధికారులు సీజ్ చేశారు. శనివారం రాత్రి ఆరు చోట్ల జరిపిన సోదాల్లో బయటపడ్డ డబ్బును కౌంట్ చేయటానికి 6 కౌంటింగ్ మిషన్లు కావాల్సి వచ్చింది అధికారులకు. ఈ సోదాల్లో 60కోట్ల నగదుతో పాటు పలు డాక్యుమెంట్లు కూడా స్వాధీనం చేసుకున్నారు అధికారులు.

# సేంద్రీయ ఎరువుల సేద్యంతోనే భూసారం

గుంటూరు, రసాయన ఎరువుల వినియోగం తగ్గించి మట్టిలో పోషకాలను పెంచేందుకు కృషిచేయాలని జిల్లా వ్యవసాయా అధికారులు సూచిస్తున్నారు. రసాయన ఎరువుల వినియోగం పెరిగి భూమికి తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. అన్నదాతలు ఈ విషయాన్ని గుర్తించి రసాయన ఎరువులకు బదులు సేంద్రీయ ఎరువులతో పంటలు సాగు చేయాలన్నారు. రైతన్నలు మట్టిని కాపాడితే సమాజాన్ని కాపాడినవారు అవుతారన్నారు. అవసరమైన దానికంటే ఎక్కువ మోతాదులో రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం కోల్పోయి పంట నాణ్యత హీనంగా వస్తుందన్నారు. తద్వారా ఆ పంటను స్వీకరించిన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు,. వ్యవసాయ శాఖ ద్వారా భూసార పరీక్షలు చేయించుకుని రైతులు తమ పోలాల్లో ఏ పోషకాలు లోపించాయో తెలుసుకోవచ్చన్నారు. అవసరమైనంత మేరకు నత్రజని పోటాష్‌లు, వినియోగించాలన్నారు అంతేకాకుండా భూమి యొక్క బౌతిక రసాయన స్థితిని బట్టి ఆభూమిలో ఏయే పంటలు పండుతాయి అనే విషయాన్ని కూడా తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు. అధిక మొత్తంలొ రసాయనాలు వాడి భూమిలోని పోషకాలు తగ్గించకుండా భూమిని జాగ్రత్తగా కాపాడు కోవాల్సిన అవసరం రైతులపై ఉందన్నారు. భూసారం తగ్గకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముందుగానే తెలుసుకుని వాటిని అవలంబించాలన్నారు. భూమి ఆరోగ్యంగా ఉంటేనే నాణ్యమైన పంటు పండే అవకాశం ఉందన్నారు. పంటకు కావాల్సిన పోషకాలను భూమి ఇస్తుందని భూమిని ఆరోగ్యంగా ఉంచేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్మికంపోస్ట్ సబ్సిడీని వినియోగించుకోవాలన్నారు. ఇదిలావుంటే మండల స్థాయిలో, గ్రామీణ స్థాయిలో కూడా ప్రైవేట్ వ్యక్తులు మట్టి తవ్వేందుకు ప్రయత్నాలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంటున్నారు. వర్మికంపోస్టు యూనిట్లు కావల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఉద్యాన పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడేందుకు ప్రభుత్వం రాయితీపై వర్మికంపోస్టు యూనిట్లను మంజూరు చేస్తోంది. ప్రధానంగా ఆకుకూరలు, పండ్లు, కూరగాయల పంటలలో రసాయనాల వాడకం తగ్గించడం ద్వారా ప్రజలకు మేలైన కూరగాయలు అందేలా చేయాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం ఉద్యాన పంటలు సాగులో కంపోస్టు ఎరువుల వాడకాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టింది. ముందుగా ఉద్యాన పంటలు సాగు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన రైతులకు రాయితీపై వర్మికంపోస్టు యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాల ఉద్యానశాఖ అధికారి తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అందరిలో మనం ఉండాలి !

తిరుమల,సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసిన వాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది.అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది- అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి- ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి. సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే- మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.

# విత్తన మాఫియా..

హైదరాబాద్, ఖరీఫ్ సీజన్ సమీపించిన నేపథ్యంలో నకిలీ విత్తన మాఫియా మరోసారి పడగవిప్పింది. ధనార్జనే ధ్యేయంగా కొందరు అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. వ్యవసాయశాఖ, పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఏటా నకిలీ విత్తన మాఫియా బారిన పడి రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతూనే ఉన్నారు.పుడమిని నమ్ముకుని సేద్యం చేసే అన్నదాతలను ఏటా కల్తీ, నకిలీ విత్తనాలు నష్టాలకు గురిచేస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం మరో 15 రోజుల్లో వానాకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నకిలీ విత్తనాలతో అక్రమార్కులు గ్రామాల్లో తిష్ట వేసినట్లు రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.ఏటా ఖరీఫ్ సీజన్‌లో పెద్ద ఎత్తున నకిలీ పత్తి, వరి తదితర విత్తనాలు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్, గుంటూరు, కర్ణాటక నుంచి రాష్ట్రంలోకి డంప్ అవుతున్నాయి. అక్రమార్కులు భారీ దిగుబడి ఆశచూపి రైతులకు యథేచ్ఛగా నకిలీ విత్తనాలను అంటగడుతున్నారు.ప్రధానంగా పొరుగు రాష్ట్రాలతో రాష్ట్రాన్న అనుసంధానం చేసే జాతీయ రహదారులకు చేరువలో ఉన్న పట్టణాలు, గ్రామాలు నకిలీ విత్తనాల డంప్‌లకు కేంద్రాలుగా మారుతున్నాయి. సరుకు రవాణా వాహనాల్లో గుట్టు చప్పుడు కాకుండానకిలీ విత్తనాలు తెలంగాణలో పెద్ద ఎత్తున వచ్చిపడుతున్నాయన్న ఆందోళన వ్యవసాయ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.ప్రతి ఏటా ఖరీఫ్‌లో తెలంగాణలో ప్రధానంగా వరి, పత్తి, కంది, సోయా, మొక్కజొన్న తదితర పంటలు పెద్ద ఎత్తున సాగవుతుంటాయి. ఇందులో ఒక్క వరి పంటే కనీసం 60లక్షల ఎకరాల్లో సాగవుతోంది. ఇక పత్తి కనీసం 40లక్షల ఎకరాల్లో సాగవుతోంది. ఒక్క ఎకరా పత్తి సాగుకు 900 గ్రాముల విత్తనాలు కావాల్సి ఉంటుంది.గింజలు విత్తాక మొలవని చోట పోగుంటలను కలుపుకుని ప్రతీ ఎకరాకు కిలో విత్తనాలు అవసమవుతాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఒక్క పత్తి విత్తనాలే దాదాపు 45లక్షల కిలోల మేర అవసరం ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా చీడల దాడిని తట్టుకుని బీటీ రకం పత్తి తెలంగాణలోని రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు.అయితే బీటీ-2 రకం పత్తి విత్తనాలను రైతులకు అందించాల్సి ఉండగా నకిలీ విత్తన మాఫియా నిషేధించిన బీటీ-3 పత్తి విత్తనాలను రైతులకు అంటగడుతోంది. అయితే ప్రభుత్వం నిషేధించినా బీటీ-3 పత్తి సాగుతో చీడపీడలు ఆశించవని రైతులను నకిలీ విత్తన మాఫియా మభ్యపెడుతోంది.దీంతో రూ.864కు వచ్చే సాధారణ

# కాంగ్రెస్ జిల్లాల సంఖ్య కుదిస్తుందా?




హైదరాబాద్,బీఆర్ఎస్ పాలనలో తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు కష్టం కలిగిస్తున్నాయి. జిల్లాల ఏర్పాటులో ఎలాంటి సూత్రాలు పాటించకుండా ఇబ్బడిముబ్బడిగా జిల్లాల సంఖ్య పెంచడంతో ఏం తోచని పరిస్థితి. పాలన గాడిన పడటం లేదు. అధికారులు సరైన రీతిలో ఉండటం లేదు. దీంతో పరిపాలన గాడి తప్పింది. పనులు ముందుకు సాగడం లేదు. బీఆర్ఎస్ చేసిన పాపం కాంగ్రెస్ ను వేధిస్తోంది.పార్లమెంట్ నియోజకవర్గాల పరంగా చూసినా 17 జిల్లాలే అవసరమవుతాయి. జనాభా పరంగా చూసినా 22 జిల్లాలు కావాలి. కానీ ఎటు కాకుండా 33 జిల్లాలు ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తల పట్టుకుంటోంది. కొన్ని జిల్లాల్లో అధికారులు సరిగా ఉండటం లేదు. దీని వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. భవిష్యత్ లో ఇంకా కష్టాలు పెరిగే సూచనలే కనిపిస్తున్నాయి.ఇప్పుడు జిల్లాల సంఖ్య కుదించాలని రేవంత్ రెడ్డి సర్కారు భావిస్తోంది. కానీ ఆ పని చేస్తే బీఆర్ఎస్ సెంటిమెంట్ ను రాజేసి లేనిపోని ఉద్యమాలు చేసే అవకాశం లేకపోలేదని చెబుతోంది. ఈనేపథ్యంలో జిల్లాల రద్దు వ్యవహారంలో ఏం చేయలనే ఆలోచనలో తలమునకలై పోతోంది. దీంతో జిల్లాల తగ్గింపు వ్యవహారంలో కాంగ్రెస్ ఏ నిర్ణయం తీసుకోవడానికి వెనుకంజ వేస్తోందని తెలుస్తోంది.కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంది. ప్రస్తుతం జిల్లాల సంఖ్య కుదిస్తే అదే వెనకంజ వేస్తుంది. బీఆర్ఎస్ ఉద్యమాలకు తోడు ఇలాంటి నష్టాలు పార్టీకి దెబ్బ తీస్తాయని ఆలోచిస్తోంది. కానీ న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొనే దిశగా కూడా పలు ఆలోచనలు చేస్తోందని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ కు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదనేదే కాంగ్రెస్ లక్ష్యం.ఒక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఎక్కడకు దారి తీస్తాయో అర్ధమవుతోంది కదా. ప్రజలకు జవాబుదారీగా ఉండే క్రమంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించడంలో కాంగ్రెస్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఎక్కడ కూడా ఏ చిన్న పొరపాటు జరిగినా తిరిగి కోలుకోవడం కష్టమవుతుందని తర్జనభర్జన పడుతోంది. దీని కోసమే సరైన పరిస్థితుల కోసం ఆరా తీస్తోంది.

# తేనెతుట్టెను గెలుకుతున్న రేవంత్ !

హైదరాబాద్,లోక్ సభ ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే తెలంగాణలో ఉన్న 33 జిల్లాలను 17 జిల్లాలకు కుదిస్తారని వస్తున్న వార్తలు తెలంగాణలో కలకలం రేపుతున్నాయి. 10 జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా విభజించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే అన్ని చోట్ల కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలను నిర్మించి ప్రారంభించింది. తాజాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని ప్రకటించడం కొత్త పంచాయతీలకు తెరలేపడమే.17 పార్లమెంటు స్థానాలకు గాను 17 జిల్లాలుగా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని, ఈ మేరకు జ్యుడిషియల్ కమీషన్ ఏర్పాటు చేయడం అనవసరమైన రచ్చకు దారితీసిందని అంటున్నారు. ఇప్పటికే టీఎస్ స్థానంలో టీజీ అని మార్చడం, తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చడం, తెలంగాణ ప్రభుత్వ సింబల్ లో కాకతీయ తోరణం రాచరిక చిహ్నంగా తొలగించడం విమర్శలకు దారితీసింది. ప్రభుత్వం అవసరంలేని విషయాలలో వేలు పెట్టి వివాదాలలో చిక్కుకుపోతుందని.పార్లమెంటు స్థానాల వారిగా జిల్లాలు అంటున్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నాగర్ కర్నూలు పార్లమెంటు పరిధిలో నాగర్ కర్నూలు, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలు ఉన్నాయి. మహబూబ్ నగర్ మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలు ఉన్నాయి. ఈ అయిదు జిల్లాలలో కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాల నిర్మాణం పూర్తయి పరిపాలన కూడా సాగుతుంది. ఇక్కడ అయిదు జిల్లాలను రెండు జిల్లాలకు కుదిస్తే జిల్లాలో రేవంత్ తీవ్ర తిరుగుబాటు ఎదుర్కొన తప్పే పరిస్థితి లేదు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాలుగా విభజించారు. ఇప్పుడు అక్కడ కుదిస్తే జాబితా నుండి సూర్యాపేట జిల్లా ఎగిరిపోతుంది. ఇక పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడను జిల్లాగా చేయాలన్న డిమాండ్ ఉంది. వీలయితే అక్కడ మిర్యాలగూడను జిల్లా చేస్తే అభ్యంతరాలు ఉండవు. కానీ ఉన్న జిల్లాలలో వేలు పెడితే ప్రతిఘటన తప్పదు.వరంగల్ జిల్లాను వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, హన్మకొండ, మహబూబా బాద్, ములుగు జిల్లాలుగా ఏర్పాటు చేశారు. ఇక్కడ వేలుపెడితే ఆరు జిల్లాలకు రెండే జిల్లాలు మిగులతాయి. కరీంనగర్ జిల్లాను పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలుగా విభజించారు. ఇక్కడ వేలు పెడితే రెండు జిల్లాలు ఎగిరిపోతాయి. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంటూ ప్రభుత్వం అనవసరంగా తేనెతుట్టెను గెలుకని విశ్లేషకులు.



# చిక్కుల్లో బీజేపీ, అడ్డంగా దొరికిపోయిన మోదీ పక్కన..

న్యూఢిల్లీ,అసలే ఎన్నికల వేడి, ఏ పార్టీ నేత నోరు జారినా దాని డ్యామేజ్ ఊహించలేము. అందుకే నేతలు జాగ్రత్తగా మాట్లాడాలని అంటుంటారు. అంతేకాదు పార్టీలోని ఎంపిక చేసిన వ్యక్తులు మాత్రమే మాట్లాడుతారు. స్వామి భక్తి మరీ ఎక్కువైతే వాటి వల్లే జరిగే అనర్ధాలను ఊహించలేము.దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఐదు దశలు ముగిశాయి. కేవలం రెండు దశలు మాత్రమే మిగిలివున్నాయి. ఆంధ్రప్రదేశ్ మాదిరిగానే ఒడిషాలోనూ శాసనసభకు లోకసభకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఒడిషాలోని బీజేపీ సీనియర్ నేత సంబిత్‌పాత్ర. ప్రత్యర్థులపై దాడి చేయడంలో ఆయన ముందుంటారు. అంతేకాదు ఆయన ఇరుకున సందర్భాలు లేకపోలేదు.ప్రధాని నరేంద్రవోదీ ఎన్నికల ప్రచారంలోభాగంగా సోమవారం పూరి జగన్నాథుడ్ని దర్శించుకున్నారు. పూరి జగన్నాథుడి రథయాత్ర కంటే మోదీ సభకు జనం అధికంగా తరలివచ్చారన్నది కమలనాథుల మాట. ఇంతవరకు బాగానే ఉంది. తాజాగా పూరీ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్నారు బీజేపీ నేత సంబిత్‌పాత్ర. మోదీపై తనకున్న భక్తుని చాటుకుని అడ్డంగా దొరికిపోయారు. అంతేకాదు ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.సోమవారం మోదీని చూసేందుకు లక్షలాది మంది భక్తులు పూరీకి వచ్చారన్నారు సంబిత్‌పాత్ర. అంతేకాదు జగన్నాథుడు కూడా మోదీ భక్తుడేనని కొనియాడారు. మనమంతా మోదీ భక్తులమేనని మనసులోని మాట బయటపెట్టారు. ఈ వ్యవహారంపై సీఎం నవీన్ పట్నాయిక్ సీరియస్ అయ్యారు. ఒడిషా ఆత్మాభిమానానికి మహాప్రభు పూరీ జగన్నాథుడని, కానీ ఓ వ్యక్తి మాత్రం ఆయన్ని భక్తుడిగా వ్యాఖ్యానించడాన్ని తాను ఖండిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.మహాప్రభును రాజకీయాల్లోకి లాగవద్దని బీజేపీ నేతలకు హితవు పలికారు సీఎం నవీన్ పట్నాయక్. ఒడిషా ప్రజల ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారని, ప్రజల మనసులో గుర్తు ఉండిపోతుందన్నారు. తన తప్పు తెలుసుకున్న సంబిత్‌పాత్ర క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. పొరపాటున నోరు జారారని, దయచేసి చిన్ని విషయాన్ని పెద్దది చేయవద్దని సీఎంకు రిక్వెస్ట్ చేశారు. ప్రత్యర్థులను ఇరుకుపెట్టబోయి అడ్డంగా సంబిత్ ఇరుక్కుపోయారు.



# ముందస్తు వ్యూహం ప్రకారమే దాడులు



అమరావతి,ఏపీలో ఎన్నికల పోలింగ్ రోజు, ఆ తర్వాత జరిగిన హింసపై సిట్ తన ప్రాథమిక నివేదికను డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు అందించింది. ఈ నివేదికను సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ డీజీపీకి అందజేశారు. మూడు జిల్లాల్లో రెండు రోజుల పాటు పర్యటించిన ఈ బృందం.. ఆదివారం అర్ధరాత్రి వరకు ప్రత్యేక దర్యాప్తు కొనసాగించింది. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అధికారులు గుర్తించారు. ఈ దమనకాండపై రెండు రోజులపాటు విచారణ జరిన సిట్.. అల్లర్లు జరిగిన ప్రాంతాలకు వెళ్లి పరిశీలించి విచారణ జరిపింది. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై సిట్ ఇచ్చిన 150 పేజీల నివేదికలో పలు కీలకాంశాలను పొందు పరిచింది. మూడు జిల్లాల్లో దాదాపు 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు తేల్చింది. పల్నాడు జిల్లాలోని 3 అసెంబ్లీ స్థానాల్లో 22 కేసులు, అనంతపురం జిల్లా తాడిపత్రిలో 7 కేసులు, తిరుపతి జిల్లాలోని 2 అసెంబ్లీ స్థానాల్లో 4 కేసులు నమోదైనట్లు సిట్ వెల్లడించింది. క్షేత్రస్థాయిలో పోలీసులు, బాధితులు, ఇతర వర్గాల నుంచి సాక్ష్యాలు సేకరించి నివేదిక రూపొందించినట్లు పేర్కొంది. 33 కేసుల్లో ఎఫ్ఐఆర్ ప్రకారం 1,370 మంది నిందితులుగా ఉన్నారని, ఇప్పటి వరకు 124 మంది అరెస్టయ్యారని తెలిపింది. మిగతావారిని కూడా అరెస్ట్ చేయాలని సూచించింది. రెండు వర్గాల ఘర్షణలు మరణాలకు కారణమై ఉండేవని తేల్చింది. కేసుల దర్యాప్తులోనూ తీవ్ర లోపాలు గుర్తించినట్లు సిట్ తన నివేదికలో పేర్కొంది. మరోవైపు నమోదైన ఎఫ్ఐఆర్‌లో కొత్త సెక్షన్లు చేర్చే అంశంపైనా సిట్ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. కొత్తగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలా? వద్దా అనే అంశంపైనా నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. హింస జరుగుతుందని తెలిసీ కొందరు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా సిట్ నిర్ధరించింది. స్థానిక నేతలతో కుమ్మక్కైన పోలీసులు హింస జరుగుతున్నా.. మిన్నకుండిపోయారని ఈ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో కొందరు పోలీస్ అధికారులపైనా కేసులు నమోదు చేసే అవకాశం కనబడుతోంది. ఈ ఘటనల్లో ఉపయోగించిన రాళ్లు, కర్రలు, రాడ్లు వంటి సామగ్రికి సంబంధించిన ఆధారాలూ సేకరించిన సిట్.. ఈ ఘటనలతో సంబంధం ఉన్న పలువురు రాజకీయ నేతల్ని సైతం అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలపైనా కొన్ని సిఫారసులు చేసినట్లు తెలుస్తోంది. ఈ నివేదికను డీజీపీ.. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ప్రభుత్వం ద్వారా అందించనున్నారు. ఈ ఘటనలపై పూర్తి నివేదికను ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని సిట్ కోరే అవకాశం ఉంది. ఏపీలో ఎన్నికలకు ముందు, తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై ఈసీ ఆదేశాల మేరకు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 13 మంది సభ్యులతో సిట్ బృందాన్ని ప్రభుత్వం నియమించింది. హింసాత్మక ఘటనలు జరిగిన ప్రాంతాల్లో సిట్ విచారణ పూర్తి చేసింది. సోమవారం సాయంత్రం డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో సిట్ సారథి వినీత్ బ్రిజ్ లాల్ భేటీ అయ్యారు. 150 పేజీలతో సుదీర్ఘ నివేదికను వినీత్ బ్రిజ్ లాల్ డీజీపీ కి సమర్పించారు. ఇప్పటికే పలు స్టేషన్లలో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యారు. ఘర్షణ తీవ్రతను బట్టి పలు ఠాణాల్లోని నమోదైన కేసులకు సంబంధించి కొన్ని సెక్షన్లు మార్పులు చేయాలని సిట్ నివేదికలో ఉన్నట్లు.. కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే అంశాన్ని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. ఈ దమనకాండపై రెండు రోజులపాటు అల్లర్లు జరిగిన ప్రాంతానికి వెళ్లి విచారణ జరిపింది. ప్రతి అంశాన్ని సిట్ అధికారులు పరిగణలోకి తీసుకున్నారు. అల్లర్లపై డీజీపీకి సిట్ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. సిట్ ఏపీ అల్లర్లపై మరో నివేదిక ఇవ్వనుంది. ఇవాళ ఇచ్చిన ప్రాథమిక నివేదికలోనే కీలక సిఫార్సులు, గుర్తించిన అంశాలు పొందుపర్చింది. ప్రస్తుతానికి 2 రోజుల విచారణ ముగిసినప్పటికీ కేసులపై పరివేక్షణ ఇకపై కూడా చేయనునుంది. కేసుల పరివేక్షణపై పురోగతితో మరో రిపోర్ట్ సిద్ధం చేయనుంది. అల్లర్లను చాలా తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తున్నట్లు సిట్ నివేదికలో పేర్కొంది. మరణాలకు దారి తీసే స్థాయిలో రాళ్ల దాడికి తెగబడ్డారని తెలిపింది. రెండు గ్రూపులుగా విడిపోయి దాడులకు ర్యాలీలు, కర్రలతో తెగబడ్డారని స్పష్టం చేసింది. అల్లర్లపై నమోదైన కేసుల దర్యాప్తుపై నిరంతరం పరివేక్షణ చేయనున్న సిట్ పురోగతి రిపోర్ట్ కౌంటింగ్ లోపు డీజీపీకి ఇచ్చే ఛాన్స్ ఉంది. అల్లర్లకు సంబంధించి ఇప్పటి వరకు ఏడు కేసులు నమోదైనట్లు పేర్కొంది. 728 మంది అల్లర్లలో పాల్గొన్నట్లు గుర్తించింది. ఇప్పటి వరకు రాళ్లదాడిలో పాల్గొన్న 396 మందిని పోలీసులు గుర్తించినట్లు తెలిపింది. అల్లర్లలో పాల్గొన్న మరో 332 మందిని గుర్తించాల్సి ఉంది. ఇప్పటి వరకు టీడీపీ, వైసీపీకి చెందిన 91 మందిని అరెస్ట్ చేశారు. అజ్ఞాతంలో ఉన్న 634 మందిని అరెస్ట్ చేయడానికి పోలీసు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. మరో ముగ్గురికి 41ఏ నోటీసులు జారీ చేశారు. కాగా.. తాడిపత్రిలో నమోద్తైన కేసులలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన కుమారుడు హర్ష, అలాగే జేసీ ప్రభాకర్ రెడ్డి, జేసీ కుమారుడు ఎమ్మెల్యే అభ్యర్థి అస్మిత్ రెడ్డి ఉన్నారు.

# పంచాయితీలను బలోపేతం చేయాలి



హైదరాబాద్,పంచాయితీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసి, పంచాయితీ రాజ్ విధులను సర్పంచ్‌కు బదిలీ చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చూడాల్సిఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమాంతర వ్యవస్థలను ఎత్తివేయాలి. కమిటీలు, వలంటీర్లతో సర్పంచ్‌ల బాధ్యత పూర్తి తగ్గి పోయింది, కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప మార్పు కానరాదని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించారు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్ధంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్ధ్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్ధ్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని కోరుతున్నారు.ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు. దీనివల్ల పల్లెలు పరిశుభ్రంగా మారతాయి. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. ఇంతకాలం వంద రోజుల పనులు చేపట్టని కూలీలకు ఏవిధంగా పని చూపించాలనే ఆలోచిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం వూరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించవచ్చు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

## బెంగళూరు రేవ్ పార్టీలో నేను లేను

బెంగళూరు, బెంగళూరు శివారు ప్రాంతంలో నిర్వహించిన రేవ్ పార్టీలో తెలుగు సినీ నటుడు శ్రీకాంత్ ఉన్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఆ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తానసలు ఆ పార్టీకే వెళ్లలదేని శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆయన వివరణ ఇస్తూ తన ఇంట్లో నుంచే ప్రత్యేకంగా వీడియోను రికార్డ్ చేసి విడుదల చేశారు. ఆ వీడియోలో శ్రీకాంత్ మాట్లాడుతూ 'నేను హైదరాబాద్‌లోని మా ఇంట్లోనే ఉన్నా, బెంగుళూరు రేవ్ పార్టీకి నేను వెళ్లినట్లు, నన్ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు నాకు ఫోన్ కాల్స్ వచ్చాయి. కొన్ని వీడియో క్లిప్స్ చూశా, కొంతమంది మీడియా మిత్రులు నాకు ఫోన్ చేసి క్లారిటీ తీసుకోవటంతో నాకు సంబంధించిన వార్తలను వారు రాయలేదు. అయితే కొన్నింటిలో మాత్రం నేను బెంగుళూరులోని రేవ్ పార్టీకి వెళ్లానని వార్తలు వచ్చాయి. ఆ న్యూస్ చూసి నాతో సహా మా కుటుంబ సభ్యులందరూ నవ్వుకున్నాం అని శ్రీకాంత్ అన్నారు. మొన్న ఈ మధ్య నా భార్యతో నాకు విడాకులు ఇప్పించేశారు, ఇప్పుడేమో రేవ్ పార్టీకెళ్లానని అన్నారు,

# బిగిస్తున్న మరో ఉచ్చు.. ఆప్‌కు 7 కోట్లకుపైగా విదేశీ నిధులు!

న్యూఢిల్లీ,ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)పై మరో ఉచ్చు బిగిస్తోంది. ఎఫ్‌సీఆర్ఏ (విదేశీ విరాళాల నియంత్రణ చట్టం) నిబంధనలకు విరుద్ధంగా ఢిల్లీ, పంజాబ్‌లలో అధికార పార్టీ ఆప్‌కు రూ.7 కోట్లకుపైగా విదేశీ నిధులు అందాయని ఈడీ ఆరోపించింది. ఈమేరకు కేంద్ర హోంశాఖకు సోమవారం లేఖ రాసింది. ఈ వ్యవహారంపై ఎఫ్‌సీఆర్ఏ, ప్రజా ప్రాతినిధ్యం చట్టం కింద విచారణ చేపట్టాలని ఈడీ కోరింది.'2015, 2016లలో అమెరికా, కెనడాలో నిధుల సేకరణ చేపట్టిన ఆప్‌కు రూ.7.08 కోట్లు విదేశీ నిధులు అందాయి. దీంట్లో విదేశీ దాతల గుర్తింపు, జాతీయతలను తారుమారు చేసింది. అలాగే ఇతర వివరాలను మార్చింది' అని ఈడీ వివరాలు ఉన్నాయి. కెనడాకు చెందిన కొంతమంది దాతల పేర్లను పార్టీ ఫైనాన్షియల్ రికార్డ్స్‌లో ఆప్ దాచిపెట్టిందని హోం శాఖకు ఈడీ విడుదల. 'ఎఫ్‌సీఆర్ఏ ఉల్లంఘనలకు సంబంధించిన కేసులను సాధారణంగా సీబీఐ విచారిస్తుంది. ఆప్‌ను ఉద్దేశించి ఈడీ చేసిన ఆరోపణలపైనా కేంద్ర హోంశాఖ చర్యలు చేపట్టవచ్చు' అని ఈడీ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు.

ఢిల్లీ, పంజాబ్‌లో ఓటమిని తట్టుకోలేక..

ఈడీ ఆరోపణలపై ఆప్ నాయకురాలు అతిశీ స్పందించారు. ఆప్‌ను అప్రతిష్టపాల్జేసేందుకు ప్రధాని మోదీ చేసిన కుట్రగా ఆమె పేర్కొన్నారు. ఎప్పుడో 11 ఏండ్ల క్రితం నాటి కేసును తిరగతోడారని, ఇందులోని ఆరోపణలపై ఈడీ, సీబీఐ, కేంద్ర హోం శాఖ, ఎన్నికల కమిషన్‌కు అన్ని సమాధానాలూ పార్టీ ప్రకటించామని ఆమె అన్నారు. 'ఢిల్లీ, పంజాబ్‌లో మొత్తం 20 లోక్‌సభ స్థానాల్లో బీజేపీ ఓడిపోనుంది. అందువల్లే కేంద్ర దర్యాప్తు సంస్థల పేరుతో ఈ రాజకీయ కుట్రలకు బీజేపీ తెరలేపింది' అని అన్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసు, మలివాల్ కేసులు విఫలం కావటంతో, కొత్తగా ఈ కేసు ను (విదేశీ నిధులు) బీజేపీ తెరపైకి తీసుకొచ్చిందని ఆమె తెలిపారు.

## తిరుమలలో మరోసారి చిరుతలు కలకలం

తిరుమల, తిరుమలలో మరోసారి చిరుతలు కలకలం రేపుతున్నాయి. అలిపిరి నడకదారిలో ఆఖరి మెట్ల వద్ద రెండు చిరుతలు సంచరిస్తున్నాయి. వాటిని చూసిన భక్తులు భయంతో కేకలు పెట్టారు. దీంతో చిరుతలు అడవిలోకి పారిపోయాయి. సమాచారం అందుకున్న తితిదే విజిలెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకొని పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. చిరుత జాడలను గుర్తించేందుకు అటవీశాఖ సిబ్బంది రంగంలోకి దిగారు. మరోవైపు, అప్రమత్తమైన భద్రతా సిబ్బంది భక్తుల్ని ఒంటరిగా కాకుండా గుంపులు గుంపులుగా పంపుతున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com